
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 12, నవంబర్ 2024 16 పేజీలు



## ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసూతి కేసులు నమోదు చేయండి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



## సీసీఐ వైఖరికి నిరసనగా కొనుగోలు నిలిపివేసిన వ్యాపారులు...

### దయచేసి పత్తిని తీసుకురావొద్దు అంటూ కొనుగోలు కేంద్రాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు

### ఆందోళనలో రైతులు

2 లో..

# నిలిచిపోయిన పత్తి కొనుగోళ్లు..

**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో:** పత్తి రైతులను కష్టాలు వీడడం లేదు. ఇప్పటికే మద్దతు ధర దక్క కఇబ్బంది పడుతున్నా దేవరు. సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా తేమ శాతం పై నిబంధనలు పెట్టడడంతో నామమాత్రంగా కొనుగోళ్లు సాగుతున్నాయి. జిన్నింగ్ మిల్లుల యజమానులు తాము సోమవారం నుంచి పత్తిని కొనుగోళ్లు నిలిపివేస్తున్నామని మార్కెట్ అధికారులకు ఆదివారం సాయంత్రం నోటీస్ ఇచ్చారు. అప్పటికే రైతులు సోమవారం మార్కెట్కు తీసుకొచ్చేందుకు వాహనాల్లో నింపారు. ఇప్పుడు కొనుగోళ్లు నిలిపివేయడంతో వత్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్లో నిలిచిపోయిన పత్తి కొనుగోలు.. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లను నిరవధికంగా బంద్ చేస్తున్నట్లు తెలంగాణ కాటన్ అసోసియేషన్, జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్కిరాల రమేశ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పత్తి మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3 పేరుతో సీసీఐ కఠిన నిబంధనలు పెట్టి, రైతుల అవస్థలకు గురిచేస్తున్నదని ఆరోపించారు.



## హమాలీ చార్జీలు రైతులతో చెల్లించడం

# దుర్మార్గమైనచర్య



### రైతుల ధాన్యం రెండురోజుల్లో కొనుగోలు చేయాలి

### మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రైతుల ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని గ్రేయిన్ మార్కెట్‌లో ఐకేపీ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భగా రైతుల సమస్యలు తెలుసుకొని మార్కెటింగ్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

2 లో..



2 లో..

## సంపూర్ణతా అభియాన్ లో నెంబర్ వన్ మనమే కావాలి...

### బాగా వెనుకబడ్డ ప్రాంతమిది....

### ఆదుకోవడం కనీస బాధ్యత..

### మళ్లీ 3 నెలల్లో వస్తా.... మైక్రో లెవెల్ లో రివ్యూ చేస్తానన్న కేంద్ర మంత్రి బండి.సంజయ్..

ములుగు జిల్లా ప్రభాత వార్త :
సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నీతి అయోగ్ పర్యవేక్షిస్తున్న సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాల అమలు తీరును సమీక్షంచేందుకు ములుగు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో జిల్లా కలెక్టర్ దివాకర తోపాటు జిల్లా ఉన్నతాధికారులంతా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుండి కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించారు. ఆస్పిరేషనల్ బ్లాక్ గా ఎంపికైన కన్నాయిగూడెంలో విద్య, వైద్యం, ఆర్థిక ప్రగతికి సంబంధించి గత 3 నెలల్లో అమలవుతున్న కార్యక్రమాలపై ఒక్కొక్కటిగా ఆరా తీశారు.

# హమాలీ చార్జీలు రైతులతో చెల్లించడం దుర్మార్గమైనచర్య





మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈరోజు పత్తి 7521రూపాయలకు ధర నిర్ణయించగా జిన్నింగ్ మిల్లు యజమానులు ఒత్తిళ్లకు గురిచేసినా కూడా రైతులతోపాటు సీసీఐ తో చర్చించి సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లను సీసీఐ ద్వారా అన్నిజిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్ల ప్రారంభించినట్లు తెలిపారు. కాగా, ఇక వరిధాన్యం కొనుగోలు విషయానికి వస్తే 2320రూపాయల నిర్ణయించిన ధరకు ధాన్యం కొనుగోలు చేయాల్సిండి ఉండగా ఇక్కడ ధాన్యం కొనేందుకుగాను మిల్లులు తక్కువగా ధాన్యం ఎక్కువగా ఉందనే సాకు ఒకటి సమాధానం చెబుతూ వస్తున్నారని, రైతులు కళ్ళాలనుంచి ధాన్యం తీసుకవచ్చి ఇరవై రోజుల తరబడి ధాన్యం వానకు తడిసి ఎండకు ఎండి రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన వ్యవహరిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే ఆరబోసి రెండురోజుల్లో ధాన్యం కొనుగోల్లు చేస్తే రైతులు ఇబ్బందులకు గురికావాల్సిన అవసరం ఉండదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన ప్యాడీ క్లీనింగ్ మిషన్‌లు ఉన్నవి పనిచేయకపోవడం, అందుబాటులో లేకపోవడంతో గంటకు వేయిరూపాయల చొప్పున ప్రైవేటు ప్యాడీ క్లీనర్‌కు అద్దెకు తీసుకొని వస్తుండడంతో ఈ భారం రైతులపై పడుతుందన్నారు. కొత్తప్యాడీ క్లీనింగ్‌మిషన్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన ఈసందర్భంగా కోరారు. హమాలీల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ బియ్యం కొనుగోలు చేసేటప్పుడు గన్నీబ్యాగ్‌లు, సుతిల్‌డబ్బులు, ట్రాన్స్‌పోర్టు, మిల్లింగ్‌చార్జీలు, హమాలీ చార్జీలు అన్నీకూడా సీసీఐ చెల్లిస్తుండగా, ఇక్కడ ఐకేపీ సెంటర్లలో అవేమి చెప్పకుండా రైతులతోటే హమాలీ డబ్బులు చెల్లించడమనేది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునేందుకు తరలిస్తే పంట తెచ్చిన వెంటనే క్లీనింగ్ మిషన్‌లు అందుబాటులో ఉంచి రెండుమూడురోజుల్లో కాంటా పెట్టాలన్నారు. ధాన్యం 41కిలోలకు కాంటా పెట్టిన తరువాత రైతుకు ఎలాంటి సంబంధం లేకుండా రైతులను మోసం చేయకుండా చూడాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవీఎల్‌ఎన్.రెడ్డి, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, జనగామ జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన పత్తి కొనుగోళ్లు..

మొదటిపేజీ తరువాయి

దీంతో రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, వివిధ కార్మిక వర్గాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిన్నింగ్ మిల్లులు, మార్కెట్లలో నిరవధికంగా పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. సీసీఐకి సంబంధించిన పత్తిని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేయరని పేర్కొన్నారు. మార్కెట్ కార్యదర్శిని నిలదిస్తున్న రైతులు పత్తిరైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా అని ప్రశ్నించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయ లోపంతో పత్తి రైతులు చిత్తవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మోనంగా ఉన్నారని నిలదీశారు. పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలన్నారు. పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి సమయం ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులకు రైతుల సమస్యలు పట్టించుకునే సమయం లేదా అని అడిగారు.

### సీసీఐ వైఖరికి నిరసనగా కొనుగోలు నిలిపివేసిన వ్యాపారులు...

సీపీఐ వైఖరికి నిరసనగా సోమవారం నుంచి రాష్ట్రంలో పత్తికొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాలకు తాళం వేస్తామని తెలంగాణ కాటన్ ఆసోసియేషన్ ప్రకటించింది. కొనుగోళ్లను నిలిపేశాం. రైతులు సహకరించాలి. దయచేసి పత్తిని తీసుకురావొద్దు అంటూ కొనుగోలు కేంద్రాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొత్త నిబంధనలే.. మిల్లర్లు ఈ మేరకు నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. గతంలో మాదిరిగా కాకుండా.. ఎల్1, ఎల్ 2, ఎల్వై పేరుతో కొనుగోళ్ల బాధ్యతలను విడతల వారీగా చేపట్టాలని సీసీఐ నిర్ణయించింది. అంటే.. పత్తి జిన్నింగ్, ప్రెస్సింగ్ జాబ్వర్సు సీసీఐ మూడు క్యాటగిరీలుగా విభజించింది. అతి తక్కువ ధరకు జిన్నింగ్ చేసే మిల్లర్లను ఎల్1, కాస్త ఎక్కువ కోట్ చేసిన వారిని ఎల్2, ఆధిక ధరకు జిన్నింగ్ చేస్తామనే వారిని ఎల్3 క్యాటగిరీలుగా విభజించింది. తొలుత కొనుగోలు బాధ్యతలను ఎల్1 మిల్లర్లకు ఇస్తామని ప్రకటించింది. రాష్ట్రంలో ఉన్న 318 జిన్నింగ్ మిల్లులను సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసింది. మిల్లర్లు పత్తిలో గింజలను తొలగించి, జిన్నింగ్, ప్రెస్సింగ్ చేసి.. బేళ్లుగా మార్చాక.. తిరిగి సీసీఐ స్వాధీనం చేసుకుంటుంది. మిల్లర్ల నిర్ణయంతో ఆరుగాలం శ్రమించి, పత్తిని పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారు.

## కష్టపడి కాదు... ఇష్టపడి పని చేయండి...

మొదటిపేజీ తరువాయి

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ‘సంపూర్ణతా అభియాన్త్ కార్యక్రమాల అమలులో ములుగు, భూపాలపల్లి జిల్లాలు రాబోయే కాలంలో అగ్రభాగాన ఉంటూ నెంబర్ 1 ర్యాంకు సాధించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ‘అందుకోసం మీరేం చేస్తున్నారు? క్షేత్రస్థాయిలో మీకు ఎదురవుతున్న ఇబ్బందులేమిటి? ప్రజల నుండి ఏ విధమైన సహాకారం లభిస్తుంది? కేంద్రం నుండి మీకు ఇంకే రకమైన సాయం అందించాలి?్మఅని అధికారులను అడిగారు. ‘3 నెలల్లో మళ్లీ వస్తా... సూక్ష్మస్థాయిలో సంపూర్ణతా అభియాన్ పై రివ్యూ చేస్తా. ఏమైనా లోపాలుంటే అధిగమించేలా చూడండి. అంతిమంగా అత్యంత వెనుకబడ్డ ములుగు జిల్లాను అభివృద్ధిలో ఇతర జిల్లాలతో పోటీపడేలా చేద్దామన్నారు. ఆర్థిక ఫలాలు అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడికి అందిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయాలను అమలయ్యేలా చూద్దాం్మఅని పేర్కొన్నారు.‘కన్నాయిగూడెం మండలంలో గత 3 నెలల్లో ఎంత మంది గర్భిణీలను గుర్తించారు? ఎంత మందికి పౌష్టికాహారం అందిస్తున్నారు? నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా? గర్భిణీల గుర్తింపులో ఏ విధమైన ఇబ్బందులు వస్తున్నాయి? 1.గత 3 నెలల్లో యాంటినేటల్ కేర్ (తివిది) కోసం ఎంత మంది గర్భిణీ(ప్రెగ్నెంట్స్) లను రిజిస్టర్ చేశారు? ఏయే గ్రామాలకు వెళ్లారు? ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎంత మంది పేర్లను రిజిస్టర్ చేశారు?్మఅని ఆరా తీశారు. జిల్లాలో అంగన్ వాడీ హెల్పర్ల కొరత ఉందని, మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లి గర్భిణీలకు గుర్తించేందుకు తగిన సౌకర్యాలు లేవని, వాహన సౌకర్యం ఇబ్బందిగా ఉందని అధికారులు పేర్కొన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు ప్రతి నెలా లబ్దిదారుల (గర్భిణీల) ఇంటికి పోతున్నట్లు, వారి ఆరోగ్యాన్ని పరీక్షిస్తున్నట్లు, పోషకాహారం అందిస్తున్నట్లు, చిన్నారులకు టీకాలు క్రమం తప్పకుండా ఇస్తున్నట్లు చెబుతున్నరు కదా? మీ దగ్గరున్న డేటాకు ఆధారాలేమిటి? సిబ్బంది ఇచ్చే ఆ డేటాపై ఇప్పటి వరకు ఫీల్డ్ లెవల్ లో ఎంక్వైరీ చేశారా? అంటూ కలెక్టర్ ను ప్రశ్నించారు. అందుకోసం ప్రత్యేకంగా స్టాఫ్ ను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.వైద్యశాఖ అధికారులను ఉద్దేశించి ‘ఎంత మందికి బీపీ, షుగర్ టెస్ట్ లు చేశారు? ఎన్ని గ్రామాలకు వెళ్లారు? టెస్ట్ చేసిన డేటాను ఎక్కడ అప్ లోడ్ చేస్తున్నారు? దేనికైనా లింక్ చేశారా? టెస్ట్ లు చేయించుకోవడానికి ఇష్టపడని వాళ్లున్నారా? ఉంటే వాళ్లకు అవగాహన కల్పించేందుకు ఏం చేస్తున్నారు?్మఅని ప్రశ్నిస్తూ వివరాలు సేకరించారు.వ్యవసాయశాఖ అధికారులను ఉద్దేశించి



‘జిల్లాలో సాగు భూమి ఎంత ఉంది? ఎంత మంది రైతులు సాగు చేసుకుంటున్నారు...? గత మూడు నెలల్లో ఎన్ని ఎకరాల్లో భూసార పరీక్షలు నిర్వహించాలని మీకు టార్గెట్ విధించారు...?అందులో ఎన్ని పూర్తి చేసుకున్నారు? గ్రామాలు, మండలాల వారీగా వివరాలు చెప్పండి. భూసార పరీక్షలు చేసుకునేందుకు రైతుల నుండి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఏంది?్మఅని అడిగారు. విద్యాశాఖకు సంబంధించి స్పందిస్తూ..‘జిల్లాలో మొత్తం ఎన్ని పాఠశాలలు ఉన్నాయి? సంపూర్ణతా అభియాన్ కింద ఎంపిక బ్లాకులో ఎన్ని పాఠశాలలో కరెంట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు? ఇప్పటి వరకు ఎన్ని పాఠశాలలకు కరెంట్ సౌకర్యం కల్పించారు? కరెంట్ సదుపాయం లేని పాఠశాలలకు ఎప్పటిలోగా కరెంట్ సౌకర్యం కల్పిస్తారు?్మఅని ప్రశ్నించగా.. 100 శాతం పాఠశాలలకు కరెంట్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు బదులిచ్చారు. ‘జిల్లాలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి? పాఠశాలలు ప్రారంభమైన అయిన నెల రోజుల్లోనే ఎన్ని పాఠశాలల కు 100 శాతం టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశారు. ఎన్ని పాఠశాలలకు 100 శాతం బుక్స్ నెలరోజుల్లోనే ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నారు? మిగిలిన పాఠశాలలో పరిస్థితి ఏమిటి? వచ్చే ఏడాది నాటికి పాఠశాలలు ప్రారంభం అయిన వెంటనే అందరికీ బుక్స్ ఇవ్వాలంటే ఏం చేయాలి?్మ అని ఆరా తీయగా... టార్గెట్ విధించిన సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నీతి అయోగ్ పర్యవేక్షిస్తున్న‘సంపూర్ణతా అభియాన్త్ కార్యక్రమాల అమలు తీరును సమీక్షంచేందుకు ములుగు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో జిల్లా కలెక్టర్ దివాకర తోపాటు జిల్లా ఉన్నతాధికారులంతా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుండి కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. ‘సంపూర్ణతా అభియాన్త్ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించారు. ఆస్పిరేషనల్ బ్లాక్ గా ఎంపికైన కన్నాయిగూడెంలో విద్య, వైద్యం, ఆర్థిక ప్రగతికి సంబంధించి గత 3 నెలల్లో అమలవుతున్న కార్యక్రమాలపై ఒక్కొక్కటిగా ఆరా తీశారు. నెలలోపే పుస్తకాలు అందించామని బదులిచ్చారు. ‘కన్నాయిగూడెం మండలంలో ఎన్ని కుటుంబాలున్నాయి? ఎన్ని పొదుపు సంఘాలున్నాయి? అందరూ సంఘాల్లో చేరారా? వారికి రివాల్వింగ్ ఫండ్ అందుతుందా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. 90 శాతం మంది మహిళలు పొదుపు సంఘాల్లో చేరారని, దాదాపు అందరికీ రివాల్వింగ్ ఫండ్ అందించినట్లు సంబంధిత అధికారి బదులిచ్చారు. ఆ వెంటనే తనవద్దనున్న రిపోర్ట్ ను చూపిస్తూ.. ‘రాష్ట్రం నుండి తెప్పించిన నివేదికలో కన్నాయిగూడెంలోని పొదుపు సంఘాలకు నయాపైసా కూడా ఇవ్వలేదని ఉంది. మీరేమో అందరికీ ఇచ్చారని చెబుతున్నారు? ఇదేలా సాధ్యం?్మఅని ప్రశ్నించారు. కంప్యూటర్ మిస్టేక్ పడిందని, సరిచేస్తామని అధికారులు తెలిపారు.అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ‘సంపూర్ణతా అభియాన్త్ కార్యక్రమాల ఉద్దేశం, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశ సారాంశాన్ని వివరించారు. ములుగు జిల్లా సంపూర్ణతా అభియాన్ లో నెంబర్ 1 గా ఉండేలా భవిష్యత్తులో కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. ఆ తరువాత కలెక్టర్, ఉన్నతాధికారులతో కలిసి కన్నాయిగూడెంలోని నందిపహాడ్ గ్రామంలో‘ట్రైబల్ విలేజ్ అడాప్షన్ ప్రాజెక్టు కింద ఎంపికైన లింగాపూర్ కోయ గూడానికి వెళ్లారు. గతంలో పరిస్థితి ఎట్లా ఉంది?...... ఏయే సౌకర్యాలు కల్పించారని ఆరా తీశారు. గతంలో కరెంట్, వాటర్ సౌకర్యం కూడా లేదని, ఏ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం వాటర్ ట్యాంక్ ద్వారా మంచి నీరు లభిస్తోందని, సోలార్ ను ఏర్పాటు చేసి కరెంట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రజలు తెలిపారు. అంగన్ వాడీ సెంటర్ కు పిల్లలు వస్తున్నారా? పౌష్టికాహారం అందిస్తున్నారా? గర్భిణీలు రెగ్యులర్ గా ఫుడ్ తీసుకుంటున్నారా? అని ఆరా తీశారు. స్థానికుల విజ...ప్తి మేరకు అక్కడే ఉన్న ఇద్దరు గర్భిణీ మహిళ సీమంతం కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. అక్కడి నుండి జంగాలపల్లి చౌరస్తా వద్దనున్న ఓ ప్రైవేట్ పాఠశాల వద్దకు వెళ్లారు. పిల్లలతో కాసేపు ముచ్చటించారు. స్థానికులతో కలిసి భోజనం చేశారు. అక్కడి నుండి భూపాలపల్లి జిల్లా రివ్యూ మీటింగ్ కు బయలుదేరి వెళ్లారు.







# సిపిఐ 100సంవత్సరాల ఉత్సవాలలో పల్లె పల్లెలో ఎర్రజెండాలు ఎగురవేయాలి

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*

మతతత్వ నియంతృత్వ పాలనపై సిపిఐ పోరాటాలు సిపిఐ 100సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా పల్లె పల్లెలో ఎర్రజెండాలు ఎగురవేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. సోమవారం నర్సంపేట సిపిఐ మండల సమితి సమావేశం వడ్లకొండ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని మత ఉన్మాదాన్ని ప్రేరేపించి అధికార దాహాన్ని తీర్చుకుంటూ కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజల సమస్యలను విస్మరించి పాలన సాగిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఇలాంటి ప్రభుత్వంపై సిపిఐ ఎప్పటికప్పుడు ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన



నిలుస్తుందని డిసెంబర్ 26వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి 100 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సావాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ పల్లె పల్లెలో ఎర్రజెండాలు ఎగురవేస్తూ పార్టీ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ దేశానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతుందో అనే విషయాన్ని వివరిస్తూ సంవత్సరా కాలం పాటు కార్యక్రమాలను నిర్వహిస్తామని జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు సిపిఐ కార్యకర్తలు సానుభూ తిపరులు ప్రజాసంఘాల నాయకులు పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాష్మియా, పనస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, గుంపెల్లి మునీశ్వర్, జిల్లా నాయకులు గడ్డం యాకయ్య, పాలక కవిత, ఐతయాకుబ్, గడ్డం నాగరాజు, బాధరపోయిన యాదగిరి, పిట్టల సతీష్, హంస మంజుల, పెట్టె మమత, సింగారపు శైలజ, గుంటి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు 18000 వేతనం ఇవ్వాలి

## -ఉద్యోగ భద్రత కల్పించాలి

## -బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశాలకు 18వేల రూపాయల వేతనం ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(బిఆర్‌టియు అనుబంధ) సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ ఆశాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేపించుకుంటుందని పల్స్ పోలియో, లెప్రసీ సర్వే, టిబి సర్వే, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అనేక సర్వేలను నిర్వహించుటకు రోజుల తరబడి ట్రైనింగ్ ఇచ్చి సర్వేలు చేస్తున్న పనులు చేయించుకొని ఇప్పటికీ ఒక రూపాయి ఇవ్వలేదని అన్నారు. ఏఎంసి టార్గెట్ల పేరు ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఎన్ఎం జీఎన్ఎం పోస్టుల భర్తీలో ఆశలకు వెయిటేజీ మార్కులు ఇవ్వాలని ఆశాలందరికీ హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి గతంలో ఆశలకి మొబైల్స్ ఇచ్చారని అవి పూర్తిగా పనిచేయడం లేదు కాబట్టి వాలి స్థానంలో కొత్త మొబైల్స్ ఇవ్వాలని ఆశలకి నాణ్యమైన యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు మంజుల, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, మహేశ్వరి, సంధ్య, అనిత, మాధవి, మధులత, సాలమ్మ, జ్యోతి, రమ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గురుకులంలో వైద్య శిబిరం

*చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*

చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సరోజ ఆధ్వర్యంలో బాలికలను పరీక్షించారు. అవసరమైన వారికి మందులు అందించి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి బాలికలకు పరిశుభ్రత ఆరోగ్యం వంటి అనేక విషయాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, సిహెచ్ఓ భద్రయ్య, సూపర్వైజర్ రమ్యల్, సిబ్బంది సురేందర్, రాణి తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ విద్యార్థి అమర వీరులకు విప్లవ జోహార్లు

## -పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమ గమనంలో అనేకమంది విప్లవ విద్యార్థి రత్నాలు అమరులయ్యారన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా అమరత్వం పొందిన తొలినాళ్లలో ప్రగతిశీల భావజాల వ్యాప్తి కొరకు ముందుకు వచ్చిన కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పిడిఎసయును స్థాపించి తొలి కాలంలోనే ఎమర్జెన్సీ రోజుల్లో 1975 నవంబర్ 5న ఇల్లందు తాలూకా చీకటి గండ్ల అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్ పేరుతో రాజ్యం హత్యగావించిందన్నారు. ఈ తరుణంలో కామ్రేడ్ జార్జిరెడ్డి, కామ్రేడ్ జేసిఎస్ ప్రసాద్ ఏ ఆశయాలనైతే ముందుకు తీసుకొని వచ్చి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. వారి ఆశయాల కొనసాగింపులో భాగంగా శ్రీపాద శ్రీహరి, కోలా శంకరన, స్నేహలత చేరాలు, సాంబయ్య, వరహాలు, చాంద్ పాషా తదితరులు అమరత్వం పొందారన్నారు. విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ నవంబర్ 5 నుండి 11వరకు అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించాలని పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నర్సంపేట డివిజన్ నాయకులు సందీప్, రాజేష్, ప్రవీణ్, కళ్యాణ్, క్రాంతి ప్రమోద్ విశాల్, విద్యార్థినీలు ప్రవళిక, దీపిక, మౌనిక, లిఖిత, ప్రేరణ, భవాని, పవిత్ర, రజిని, జ్యోత్స్న, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా కార్యదర్శిగా తక్కలపల్లి ఉమా నియామకం

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా కార్యదర్శిగా తక్కలపల్లి ఉమా నియమిస్తున్నట్లు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తక్కలపల్లి ఉమా మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తన మీద నమ్మకంతో కార్యదర్శిగా నియమించినందుకు అధ్యక్షులు వీర మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో దాదాపు 300కు పైగా చేనేత కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఇప్పటివరకు ఎటువంటి సహాయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందలేదని అన్నారు.

# విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి దుస్సా చేరాలు

*నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*




దేశంలో కుల, మత, ఆర్థిక అసమానాతలు లేని శాస్త్రీయ విద్య సాధన కోసం జరిగే పోరాటాలకు దుస్సా చేరాలు నేటికి దిక్సూచిలా నిలుస్తున్నాడని పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో పిడిఎస్‌యు విప్లవ విద్యార్థి అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించి, విప్లవ విద్యార్థి నాయకుడైన దుస్సా చేరాలు స్తూపంపై పిడిఎస్‌యు బిగిపిడికిలి జెండా ఎగరవేసి ఘనంగా నివాళ్లర్పించారు. స్మారకసభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్యా సమానత్వ సమాజ స్థాపన ధ్యేయంగా జరిగిన విద్యార్థి ఉద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వలన నేడు విద్యారంగం పూర్తి వ్యాపారమయంగా మారి పేదలకు అందని పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రంలో మోడి అనుసరిస్తున్న విద్యా కాషాయకరణ, మతోన్మాద ఫాసిజం వలన దేశ లౌకిక వ్యవస్థ పౌరుల ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి నేటికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నాడని తెలిపారు. దేశంలో నరేంద్రమోడి మత గణన చేస్తుంటే రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి కులగణన చేపడుతూ విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి గణన చేపట్టి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు పెండ్ర యాకయ్య, నాయకులు సురేష్, రాజు, రమేష్, నితిన్, అఖిల్, కృష్ణ, ప్రేమ్‌కుమార్, సిద్ధార్థ, శ్వేత, అక్షర మౌనిక, అఖిల, రమ్య, కావేరి, సంగీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్పించాలి

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*

భారతరత్న స్వతంత్ర సమరయోధులు ఆజాద్ గారి జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు స్వతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. ఈ మహనీయుని సేవలు మరువలేవని అంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి విద్యార్థులనులకు జాతీయ అక్షరాస్యత దిన సందర్భంగా ఉచిత విద్య అందించాలని అదేవిధంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం మరియు ఉద్యోగ జీవనోపాధి కల్పించాలని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలు శాశ్వత భవనాలు లేక చాలా అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థి విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వడంలో కాలేజీ మేనేజ్మెంట్‌లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్‌ను ప్రస్తుత ప్రభుత్వం రిలీజ్ చేసి విద్యార్థి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులు ప్రవేశం సందర్భంగా కాలేజీ యాజమాన్యం మీకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదని విద్యార్థుల పేరెంట్స్ నుంచి బలవంతపు వసూలు చేస్తున్నారని అన్నారు. కావున వారి యొక్క ఫీజు రియంబర్స్మెంట్‌ను ప్రభుత్వ స్పందించి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.






## ఐదుగురు వ్యక్తుల బైండోవర్

మహదేవపూర్(కాటారం), నవంబర్ 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి వాగు వద్ద క్షుద్ర పూజలు చేయించుకున్న ఐదుగురు వ్యక్తులను మహదేవపూర్ తహశీల్దార్ ఎదుట బైండోవర్ పరిచినట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ సోమవారం తెలిపారు. పూజ చేసిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇలాంటి పూజలను నమ్మకూడదని, ఇలాంటి వాటిని ప్రోత్సహించ వద్దని, ప్రేరేపించిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మండల సదస్సును విజయవంతం చేయండి

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

మహదేవపూర్(కాటారం), నవంబర్ 11, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలకేంద్రంలో నేడు జరగబోయే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జాప్యం చేస్తున్న రేవంత్ రెడ్డిపై మరో పోరాటానికి సిద్ధం కావల్సిన అవసరం ఎంతైనా ఉందని, వర్గీకరణ లేకుండా నియామకాలు చేపడితే ఊరుకునేది లేదని బెల్లంపల్లి సురేష్ మాదిగ విమర్శించారు. ఎంఎస్పీ మండల కన్వీనర్ మాట్లాడుతూ..వర్గీకరణ తక్షణమే చేపట్టకపోతే తాడోపేడో కాంగ్రెస్‌తోని తేల్చుకుంటామని తూటిచెర్ల దుర్గయ్య అన్నారు. నేటి మండల సదస్సుకు విచ్చేస్తున్న జిల్లా నాయకుల సదస్సులో మండల నాయకులందరూ గ్రామస్థాయి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అత్యధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సద్వినియోగపర్చుకోవాలి

నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్‌గౌడ్ అన్నారు. ప్రధానిమోది బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల కులాల అభ్యున్నతికి రూ. 13వేల కోట్లు బడ్జెట్ కేటాయించారన్నారు. ఈ పథకం ద్వారా చేతి వృత్తుల వారికి 15 రోజుల శిక్షణ అందించి శిక్షణ సమయంలో రోజుకు రూ.500 ఇస్తూ రూ.15వేల విలువైన టూల్‌కిట్ ఉచితంగా అందిస్తారన్నారు. శిక్షణ అనంతరం తక్కువ వడ్డీతో మొదటి విడతగా లక్ష రూపాయలు, రెండో విడతలో రూ.2లక్షలు రుణం ఇప్పిస్తామన్నారు. పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ పథకం మోదీ ప్రవేశపెట్టారని, మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే నగదు వస్తుందన్నారు. మండలంలో అర్హులైన అన్ని కులాల వారు బిజెపి మండల నాయకులకు వివరాలతో దరఖాస్తు అందజేస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేసి రుణం ఇప్పిస్తామని హామి ఇచ్చారు. పథకానికి ఎంతో మంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## పేదల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది

-యాస్పిరేషన్ అంశాలలో దేశవ్యాప్తంగా మహముత్తారం మండలం ఆదర్శంగా ఉంది

-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

మహముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త



పేద ప్రజల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మహముత్తారం మండలం ఎంపిడిఓ కార్యాలయంలో యాస్పిరేషన్ పారామీటర్లు పరిశీలించారు. ఈసందర్భంగా విద్యా, వైద్య, వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..అధికారులు చాలా కష్టపడి పనిచేస్తున్నారని, సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మారుమూల మండలాల అభివృద్ధికి 500మండలాలను యాస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈబ్లాకుల్లో విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనేక ప్రాంతాల్లో విద్యా, వైద్యం, పారిశుద్ధ్యం గురించి ఇబ్బందులు ఉన్నటువంటి పరిస్థితి ఉందని ఇది చాలా బాధకరమని అన్నారు. కనీస సౌకర్యాలకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం కనీస సదుపాయాలు, అవసరాలు కల్పనకు యాస్పిరేషన్ బ్లాకులు ఏర్పాటుకు చేసినట్లు తెలిపారు. వెనుకబడ్డ ప్రాంతాలు ఒక్కదెక్కడ ఉన్నాయని గుర్తించిన తర్వాత దేశవ్యాప్తంగా 500మండలాలను బ్లాకులుగా ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. మహముత్తారం మండలం యాస్పిరేషన్ అంశాలలో దేశవ్యాప్తంగా ఆదర్శంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రధాని ఆదేశాల మేరకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, ఆర్థికాభివృద్ధి, పౌష్టికాహారం, వ్యవసాయ రంగాలకు సంబంధించి సమీక్ష చేయడం జరిగిందని, జిల్లా అధికారులు ఈవిషయంలో చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారని మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని అన్నారు. కావున ఇవాళ ఇటువంటి పథకాలను గ్రామస్థాయిలో అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని తెలిపారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్న పేదల గురించి ఆలోచిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో పేదలకు అందాలంటే ఏం చేయాలి, అందకపోవడానికి కారణం ఏంటి పరిశీలించి తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, కార్పోరేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయడమే కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలకు వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నామని సంక్షేమ ఫలాలను చిట్ట చివరి ఇంటి వరకు చేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులకు బాగా సహకరిస్తున్నారని ప్రజలను అభినందించారు. అధికారులు వస్తున్నది మీకు సేవ చేయడానికేనని వారు చెప్పేటువంటి సలహాలను, సూచనలు పాటించి వారికి సహకరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మంత్రి పిఏస్ వంశీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ కె.శ్రీనివాస్, పలిమెల ఎంపిడిఓ శ్రీనివాస్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యత లోపంతోనే మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించారు.

-మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు సరికాదు

-మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు

కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త



గత రెండు మూడు సంవత్సరాల నుండి కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకి అందిస్తున్న ఆహారంలో నాణ్యత లేకపోవడంతోనే ఈసంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నిర్ణయం మేరకు వారిని తొలగించి ఇతర మహిళా సంఘం గ్రూప్ సభ్యులను నియమించడం జరిగిందని మాల మహనాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు తెలిపారు. ఇట్టి విషయాన్ని మంథని నియోజకవర్గానికి చెందిన కొందరు నాయకులు ఈసమస్యనీ రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. పాఠశాలలోని విద్యార్థుల నిర్ణయంతోనే వారిని తొలగించినట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపిందని. మధ్యాహ్న భోజన కార్యక్రమం మొదలైనప్పటి నుండి ధన్వాడ పాఠశాలలో ఇప్పటి వరకు 15మహిళా సంఘాల గ్రూపులకు చెందిన వారు సంవత్సరానికి కొందరు చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులుగా పని చేశారు. గత సంవత్సరం చేసిన వాళ్ల వారు ఏమహిళా సంఘాల గ్రూపులకు చెందినవారు కారని ఇతర గ్రూప్ సభ్యుల తరపున వీరు వంట చేసేవారన్నారు. చిన్న సమస్యను సైతం రాజకీయం చేయడానికి కొందరు నాయకులు గుంటకాడి నక్కలాగా ఎదురు చూస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బంద గడుపుకుంటున్నారని అనునిత్యం ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్నా మానాయకులను ఒక్కవలేక ప్రతి చిన్న సమస్యను భూతద్దంలో చూపిస్తూ తెరవెనుకల ఉండి నడిపించేది ఎవరు అనేది మంథని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు వారికి పొద్దున లేవగానే మంత్రి శ్రీధర్‌బాబుపై అలాగే శ్రీనుబాబుపై అసత్య ఆరోపణలు చేయనిదే పూటగడవదని అన్నారు. మహిళతో పాటు పత్రిక సమావేశంలో పాల్గొన్న మాల మహనాడు నాయకులు స్థానికంగా వచ్చి సత్య, అసత్యాలు తెలుసుకున్న అనంతరం మంత్రిపై విమర్శలు చేయడం మంచిదన్నారు. అబద్దాలను సైతం నిజాలుగా మాట్లాడనంతమాత్రాన నిజాలు కావనీ ఇకముందు ఇలాంటి ఆరోపణలు చేసే ముందు స్థానికంగా ఉన్న వారిని సంప్రదించి నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

## పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమ య్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు అమీనాబాద్ ఎల్లాయిగూడెం, పాపయ్యపేట, తిమ్మరాయినిపహాడ్, గొల్లబామతండా గ్రామాల్లో కేంద్రాలను సొసైటి చైర్మన్ మురహరి రవి, మండల వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్యలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడేకంటే రైతులు అందుబాటులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకో వాలన్నారు. మధ్య దళారి వ్యవస్థను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్రాలు నడుస్తాయన్నారు. ముందుగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావడం ఎంతో మంచిదన్నారు. సన్నరకం ధాన్యానికి బోనస్ 500 వస్తాయన్నారు. ఇలాంటి ఇబ్బందులు సమస్యలు లేకుండా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి సీఈవో పులి రమేష్, ఏఈవోలు కిరణ్మయి, కళ్యాణి, తిరుపతి, డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, ఐలయ్య, వీరారెడ్డి, రవి, నర్సయ్య, హస్సేన్, శాంతమ్మ, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, సిద్ధన రమేష్, బండి హరీష్, కడారి సాయిలు, లాలు మంద యాకయ్యగౌడ్ సిబ్బంది ఎల్లయ్య, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా స్వాధీనం

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి చెన్నారావుపేట మండలంలోని విస్తృత వాహన తనిఖీలు నిర్వహించామన్నారు. ఈర్యతండా నుండి చెన్నారావుపేటకు నాటుసారా రవాణా చేస్తున్న వాహనాన్ని ముగ్గుంపురం గ్రామం నుండి పాతముగ్గుంపురంకు నాటుసారా రవాణా చేస్తున్న మరియొక వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో మొత్తం రెండు ద్విచక్ర వాహనాలను 12 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఈర్యతండాకు చెందిన దరంసోతు వెంకన్న, ముగ్గుంపురంకు చెందిన ఇస్లావత్ భరత్‌లపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎస్ఐలు శార్వాణి, రాజన్న, సిబ్బంది, లింగేశ్వర్, వాజిద్, లింగస్వామి, స్వర్ణలత, నాగరాజు, దిలీప్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటకు అంబులెన్స్ లేక ఇబ్బందులు

శాయంపేట నవంబర్ 11, (ప్రభాతవార్త) :

శాయంపేట మండలానికి అంబులెన్స్ లేక జనం ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ శాయంపేట మండలంలో 24 గ్రామాలు ఉన్నా ఆపదొస్తే అంబులెన్స్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అత్యవసర ఆరోగ్య పరిస్థితులకు ప్రైవేటు పై వెళుతూ ఇటు ప్రాణాలు అటు డబ్బులు వృధా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల మండల కేంద్రంలో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కుక్కలు అడ్డం వచ్చి తీవ్ర గాయాలై అత్యవసర చికిత్స కోసం వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అంబులెన్స్ కు నిధులు మంజూరు చేశామని చెప్పడం తప్ప అంబులెన్స్ జాడే లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే , జిల్లా అధికారులు స్పందించి అంబులెన్స్ ను మండల కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా త్వరగా తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, కొత్తపెల్లి శ్రీకాంత్, అనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు






## అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం



శాయంపేట నవంబర్ 11, (ప్రభాతవార్త) :

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని నవోదయ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మామిడి పృథ్వి అన్నారు. సోమవారం నవోదయ ఉన్నత పాఠశాలలో కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ఆజాద్ గ్రామీణ పేదలు, బాలికలకు విద్య, వయోజన అక్షరాస్యత, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, తప్పనిసరి, సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, వృత్తిపరమైన శిక్షణతో సహా వివిధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ,ఉపాధ్యాయులు శివ, రాజేందర్, వెంకట్, సందీప్, స్వాతి, ప్రసూన, నాగలత, మోనిక, సౌమ్య, జయ, జ్యోత్స్న, మాధవి, సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

ప్రభాతవార్త సుబేదారి

:విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ ఐఏఎస్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుందని, అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం లాంటి హేయమైన చర్యను టిఎన్జీవోస్ యూనియన్ హన్మకొండ జిల్లా తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, రాము నాయక్,సారంగపాణి, మోయి స్,లక్ష్మీప్ర ఖన్నా,గోపి కృష్ణ, రామాంజ నేయులు ు,భరత్ తదితర టీఎన్జీవో నేతలు పత్రిక ముఖంగా నిరసనను పత్రికాముఖంగా తెలియజేశారు

## రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు

వర్ధన్నపేట, నవంబర్ 11, (ప్రభాతవార్త):



వర్ధన్నపేట మండలం కొత్తపల్లి నుండి ల్యాబర్తికి వెళ్లే రహదారిలో పిచ్చిచెట్లు దట్టంగా పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అడ్డంకిగా మారాయి. రోడ్డుపైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వ్యాపించడంతో వాహనదారులకు దారి కనిపించక ఇటు వాహనదారులు, అటు ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పోలీసులు వెంటనే స్పందించి సోమవారం రోడ్డుకు ఇరువైపులా రహదారిపై వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను, ముండ్ల చెట్ల కొమ్మలను కొట్టించి వేయించారు. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## అవినీతికి,దోపిడీకి కేరాఫ్ కాంగ్రెస్..

హన్మకొండ ప్రభాతవార్త

వ్యక్తి గత దూషణలు,దాడులను ఖండించిన వినయ్.. హన్మకొండ బ్యూరో... అవినీతికి ,దోపిడీలకు కేరాఫ్ గా కాంగ్రెస్ నాయకులు పాలన కొనసాగుతున్నట్లు మాజీ చీఫ్ విప్ బి ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హన్మకొండ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇటీవల స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యక్తి గత దూషణలు,దాడులకు పాల్పడిన ఘటన ఆయన ఖండించారు. మమ్మల్ని విమర్శిస్తున్న వారు ఎందుకు జైలుకు వెళ్లారో ప్రజలందరికీ తెలుగు నిన్న పార్టీ కార్యాలయంలో కేవలం కాంగ్రెస్ గత ఏడాది హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ గురించి అడగడం జరిగింది కాంగ్రెస్ 420 హామీలు, 6 గ్యారెంటీ లు ప్రజలకు ఇచ్చింది.... సమగ్ర సర్వేను స్వాగతిస్తున్నాం సర్వేలోని ప్రశ్నలు అభ్యంతర రకరంగా ఉన్నాయిఅని అన్నారు. అది,కారుల ను ప్రజలు ప్రశ్నిస్తున్నారు . కాంగ్రెస్ నాయకులు చిలక పలుకులు పలుకుతున్నారు . 2014 సమగ్ర సర్వే పై రేవంత్ ఏమీ మాట్లాడాడు నాడు వివరాల సేకరణపై నాడు ఒక మాట నేడు ఒక మాట ద్వంద దోరణి సరి కాదు అని అన్నారు.



## గుడుంబా తరలిస్తున్న నలుగురి అరెస్ట్

రెండు బైక్ లు స్వాధీనం. ఎక్సైజ్ సీఐ తాతాజీ.



శాయంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త :గుడుంబా తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసి రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాయంపేట మండలం సూర్యానాయక్ తండా శివారులో సోమవారం తెల్లవారు ఝామున రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా తరలిస్తున్న సూర్యనాయక్ తండాకు ఈ నలుగురు వ్యక్తులు మాలోత్ కొమురయ్య,మాలోత్ సమ్మక్క , జర్పుల రవీందర్ , జర్పుల కవితలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు బైక్ లు (48) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ రూట్ వాచ్ లో ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు

## పెళ్లి బస్సులపై ఆర్టీసీ భారీ తగ్గింపువరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోతి

వార్త 1, నవంబర్ 11, (ప్రభాతవార్త బాలసముద్రం :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను అద్దెకు తీసుకునే వారికి ఆర్టీసీ భారీ తగ్గింపు ఇస్తుందని వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. పెళ్లిళ్లు, తీర్థయాత్రలు, దైవదర్శనాలకు ఆర్టీసీ అద్దెకు తీసుకున్న వారి కోసం సంస్థ 15 నుండి 20 వరకు తగ్గించిందని తెలియజేశారు. కిలోమీటర్ ప్రకారం పల్లె వెలుగు బస్సు అద్దె ధర 68 నుండి 52 కు, ఎక్స్ప్రెస్ బస్సు 69 నుండి 62 కు, మరియు డీలక్స్ ధర 65 నుండి 57కు, సూపర్ లగ్జరీ ధర 65 నుండి 59 కు తగ్గించడం జరిగింది అన్నారు. అదేవిధంగా పల్లె వెలుగు బుక్ చేసుకున్న స్పెషల్ బస్సుకు 200 కిలోమీటర్ల కు గతంలో 16,750 అద్దె ఉండగా ప్రస్తుతం తగ్గించిన ధర ప్రకారం 12,220 మాత్రమే ఉంటుంది, మరియు 100 కిలోమీటర్లకు పిక్ మరియు డ్రాపింగ్ కూడా ధరలు తగ్గించడం జరిగింది. కావున పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకోవడానికి అసిస్టెంట్ మేనేజర్ సెల్ నెంబర్ 8500372694 లేదా 9059662555, 9849118696, 9959558557 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం వర్ధన్నపేట ఏసీపీ

వర్ధన్నపేట, నవంబర్ 11, (ప్రభాతవార్త):



సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ ఏ.నర్సయ్య అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలు, డయల్ 100 ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సోమవారం అవగాహన కల్పించారు. తమ వ్యక్తిగత వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై రాజు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### .పత్తిపాక ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక.

శాయంపేట, నవంబర్ 11, (ప్రభాతవార్త):

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సమావేశం మండల కన్వీనర్ తుడుం వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ, మాజీ ఎంపిటిసి గజ్జి ఐలయ్య హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా తక్షణమే రిజర్వేషన్లు ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా గ్రూప్స్ పరీక్షలు నిర్వహించకూడదని డిమాండ్ చేశారు. అనంతరం పత్తిపాక గ్రా మఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.అధ్యక్షులుగా పోతుగంటి సాంబ రాజ్ మాదిగ,అధికార ప్రతినిధి రమేష్ మాదిగ,ఉపాధ్యక్షులు తుడుం ప్రభాకర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి పెండెల కిరణ్ మాదిగ,ప్రచార కార్యదర్శి సురేంద్ర మాదిగ,సహాయ కార్యదర్శి రవీందర్ మాదిగ,సంయుక్త కార్యదర్శి బుర్రి మహేందర్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగాబలుగూరి రాజు మాదిగ,గజ్జి శీను మాదిగ,గజ్జి రాజు మాదిగ,పోతుగంటిసుభాష్ మాదిగ,తుడుం మహేందర్ మాదిగ లను ఎన్నుకున్నారు



# ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడి

ఏదో షెడ్యూల్డ్ ప్రాంతాన్ని రక్షించాలని నినాదాలు చేసిన ఆదివాసీలు
...గ్రామసభల ద్వారానే ఇంటి నెంబర్లు కేటాయించాలి...
జిఓ ఎంఎస్ 68 పటిష్టంగా అమలు చేయాలి..
ఐటీడీఏ ని ప్రక్షాళన చేయాలి..
ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
అక్రమ బహుళ అంతస్తులు కూల్చివేయాలని వినతి...
సానుకూలంగా స్పందించిన ప్రాజెక్ట్ అధికారిణి...
చిత్రా మిశ్రా...



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో ప్రభుత్వ భూములను, కుంటలను గిరిజనేతరులు కబ్జా చేస్తూ... ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా... ఐటిడిఏ పాలకవర్గం కళ్ళు లేని కబోదిలా వ్యవహరిస్తున్న వైనంపై ఆదివాసిలు మండిపడ్డారు. ఏదో షెడ్యూల్డ్ మండలాలు వలస గిరిజనేతరుల చేత విధ్వంసానికి గురి అవుతున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి ఎందుకు మోనం వహిస్తున్నారో చెప్పాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న గిరిజనేతల వలన సహజ వనరుల విధ్వంసం పై ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ముట్టడి చేయడం జరిగింది. సుమారు మూడు గంటల పాటు ముట్టడి కార్యక్రమం జరిగింది. ఎల్టిఆర్ చట్టం అమలు చేయాలని నినాదాలు చేశారు. అక్రమ బహుళ అంతస్తులు కూల్చి వేయాలంటూ ఆదివాసీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ప్రాజెక్ట్ అధికారిణి చిత్రామిశ్రా కు ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహమూర్తి గిరిజన గూడేలలో నెలకొన్న పలు సమస్యలు గురించి వివరించారు. వలస గిరిజనేతరుల కారణంగా షెడ్యూల్డ్ ప్రాంతం మొత్తం అన్యాక్రాంతం అవుతోందని తెలిపారు. ఆదివాసీల భూములు గిరిజనేతరులు వివిధ రూపాల్లో స్వాధీనం చేసుకుంటున్నట్లు వివరించారు. ఏటూరునాగారం వై జంక్షన్ దగ్గర



అసైన్మెంట్ భూమిలో గిరిజనేతరుడు అక్రమంగా హోటల్ నిర్మించి వ్యాపారం చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఆ హోటల్ పైన ఎల్టిఆర్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలని కోరినారు. 209 సర్వే నెంబర్లో ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్ వెనకాల ఉన్న భూములను అగ్రవర్ణానికి చెందిన గిరిజనేతరుడు కోట్ల విలువైన భూమిని కబ్జా చేసినట్లు తెలిపారు. కబ్జా చేసిన గిరిజనేతరుడి భార్య గిరిజన కులానికి చెందినది అన్నారు. ఆమె టీచర్ గా పని చేస్తున్నారని అన్నారు. కబ్జాదారుడి వదినను బినామీ గా పెట్టుకొని కబ్జా చేస్తున్నట్లు పిఒ. చిత్రామిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. బినామీగా ఉన్న కబ్జా దారుడి వదిన భర్త ప్రభుత్వ లెక్చరర్ గా పని చేస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఎలా కబ్జా చేస్తారని ప్రశ్నించారు. ఎల్టిఆర్ చట్టానికి విరుద్ధంగా కట్టిన భవనాలకు గ్రామపంచాయతీ అధికారులు ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదన్నారు. పెసా గ్రామ సభ ఆమోదం లేకుండా ఇంటి పన్నులు ఇవ్వరాధన్నారు. అన్ని సమస్యలు విన్న ప్రాజెక్ట్ అధికారిణి చిత్రామిశ్రా సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, పార్లమెంట్ చట్టాలను అమలు చేయడంలో ప్రాజెక్ట్ అధికారి విఫలం అవుతున్నారని అన్నారు. అడవి బిడ్డలు ఆర్థికంగా, సామాజికంగా వెనక బడి ఉన్నారని అన్నారు. వారి బ్రతుకుల్లో అభివృద్ధి వెలుగులు నింపేది ఎప్పుడని ప్రశ్నించారు. ఐటీడీఏ భూములు అన్యాక్రాంతం అవుతూ ఉంటే కాపాడుకోలేని స్థితిలో ఉంటే ఆదివాసీలకు రక్షణ ఎలా కల్పిస్తారని విమర్శించారు. శంకర్రాజ్ పల్లి ఆదివాసీల గుడిసెలు పీకిన అటవీ శాఖా అధికారుల పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. అటవీ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనేతరుల పైన ఎటువంటి చర్యలు లేవని మండిపడ్డారు. జిఓ 68 ని పటిష్టంగా అమలు చేయకపోవడంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కింది స్థాయి ఉద్యోగాలన్నీ గిరిజనేతరులకు దారదత్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, మొడెం నాగరాజు, నీలాద్రి, సమంత, అనిత, పలు గ్రామాల నుండి వచ్చిన ఆదివాసీలు పాల్గొన్నారు..

# అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు అందజేయాలి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి** అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు, నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యాస్పిరేషన్ లక్ష్యాల సాధనపై విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచి దేవానికి రోల్ మోడల్‌గా ఉండాలని సూచించారు. పారామీటర్స్‌పై అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు ఎంకావాలో అధికారులకు సంపూర్ణమైనటు వంటి అవగాహన ఉండాలని అట్టి నివేదికలను తనకు అందజేయాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండాలని గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన బిడ్డ జన్మనిస్తే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల గర్భిణీల బాలింతల వివరాలను నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు ఆరోగ్యపరిరోణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో యాస్పిరేషన్ పారామీటర్లు 95శాతం పైగా నమోదులు చేస్తున్నారని అభినందించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టాలో అధికారులు సూచనలు చేయాలని సూచించారు. చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు గణపురం మండలం చెల్పూర్‌లో మిల్లెట్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ భూమిని బట్టి పంటలు సాగు చేపట్టేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాంప్రదాయ పంటల సాగుకు స్వస్తి చెప్పి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్పిడి విధానం ద్వారా మాత్రమే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. గిరి వికాసం కింద 186సర్వేసులు మంజూరు చేశామని అలాగే మరొక 136సర్వేసులు మంజూరు చేయాల్సి ఉందని, తక్షణ మంజూరు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంఘాల ఏర్పాటు ద్వారా రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి పంట సాగుపై రైతులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పారామీటర్లు లక్ష్య సాధనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ఇండికేటర్లు నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 30ఏండ్లు పైబడిన వాళ్లందరికీ మధుమేహ, బీపి పరీక్షలు నిర్వమిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బిపి, మధుమేహ పరీక్షలు నిర్వహిస్తే వారిని ఫాలోఅప్ చేస్తూ వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. అంబాకార్డులు జనరేట్ చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నూగూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

...ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త



ములుగు జిల్లాలో భారీ వాహనాలు, అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీలు వలన మారుమూల ప్రాంతాలైన వాజేడు,వెంకటాపురం, మంగపేట మండలాలలో ప్రధాన రహదారులు పెద్ద పెద్ద గుంటలుగా దర్శనమిస్తున్నాయి. ధ్వంసమైన ఈ రహదారులపై నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రయాణికులు ప్రమాదానికి గురవుతూనే ఉన్నారు. పాలకుల పాపం... ప్రయాణికులు, వాహనదారుల పాలిట శాపంగా మారింది. వెంకటాపురం మండలం నూగూరు గ్రామం సమీపంలో సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులు అదుపుతప్పి క్రింద పడ్డారు. ఈ ప్రమాదంలో వారి తలకు బలమైన గాయాలయ్యాయి. వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం, అక్కడి నుండి ములుగు ప్రభు త్వ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. ఈ ప్రమాదం పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

. ఎం. సంపత్ రావు, అధ్యక్షులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్,ములుగు జిల్లా.



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి శ్రీ వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని దీనికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రేపు 12 .11. 2024 నాడు జిల్లా అధికారులు, ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యి నిరసన చేపడతారని,దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ శ్రీ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలి,అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానిని టిజిఒ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారని,వారు ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో పనిచేస్తారు, కానీ కొంతమంది సంఘ వ్యతిరేక శక్తుల మాటలను నమ్మి అధికారులమీద దాడిచేయడం తగదని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు యం. సంపత్ రావు తెలియజేశారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీనితోపాటు జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్.రామకృష్ణ, కోశాధికారి ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే.కొమురయ్య, బి శ్రీనివాస్, శిరీష, వెంకటరమణ, రఫీక్, రహీం, రంజిత్ తదితర సంఘ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# మేడారంలో ఏర్పాట్లు దగ,దగ మెరిసే





### ఈవో ఆదేశాల మేరకు పనులను పరిశీలించిన సిబ్బంది
### గద్దెలపై చలువ పందిళ్లు ... భక్తుల్లో ఆనందం
### పోలీసు ఉన్నతాధికారి కుటుంబం దైవ దర్శనం
### మినీ జాతర రెండు నెలలు ఉండగానే ఎండోమెంట్ ఏర్పాట్లు
### హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు, పూజారులు, ఉద్యోగులు

**తాడ్వాయి, నవంబర్ 11, ప్రభాతవార్త:** చలువ పందిళ్ల ఏర్పాట్లతో గద్దెలు దగ,దగ మెరుస్తున్నాయి. చలువ పందిళ్ల కింద భక్తులు దేవతలకు మొక్కులు సమర్పిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి భక్తుల రాకతో మేడారం పోటెత్తింది. ఈవో ఆదేశాల మేరకు ఎండోమెంట్ సిబ్బంది పనులను పర్యవేక్షిస్తున్నారు. గద్దెల వద్ద చేట్టిన పనులు దగ్గర ఉండి పరిశీలించి త్వరిగతిన పూర్తి చేయించారు. తడికలు కట్టడం అంటే ఆశామాషా కాదు. చాలా శ్రమతో కూడుకున్న పనులవి. సిబ్బంది క్రాంతి కుమార్, రాజేశ్వర రావు, మధు, రఘుపతి, మిగతా వారు చలువ పందిళ్ల పనులు పూర్తి చేయిం చారు. గద్దెల ప్రాంతమే కాకుండా వీటి ఆవరణలో సైతం నీడ కల్పించారు. దీంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మినీ జాతర ఇంకా రెండు నెలలే మిగిలింది. ముందుగానే దేవాదయశాఖ అధికారులు చలువ పందిళ్లను ఏర్పాటు చేయించడంతో అందరూ హర్షం వ్యక్తం చేసు_న్నారు. ఎండ తీవ్రత బాగా ఉన్నందున ఈ చలువ పందిళ్లు భక్తులకు బాగా ఉపయోగపడుతున్నాయి. భక్తులే కాకుండా ఉద్యోగులు రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి కుటుంబం సైతం మేడారంను సందర్శించారు. పస్ర సీఐ రవీంధర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని బయటకు రాకుండా రహస్యంగా ఉంచారు. చలువ పందిళ్లతో గద్దెల ప్రాంతమంతా దగదగ మెరిసిపోతుంది.

# ఏకో టూరిజం అభివృద్ధికి మోక్షం ఎప్పుడో....?

### వన కుటీరాల అభివృద్దే పట్టించుకోని అటవీశాఖ
### దేశ విదేశాలకు చెందిన పర్యాటకులు వస్తే చెట్ల కిందే విశ్రాంతి
### ఆలనా, పాలన లేక అడవిలో కాసిన వెన్నెల వలెనే
### పేరుకే అభయారణ్యమని రోడ్డు వెంబడి బోర్డులు




**తాడ్వాయి, నవంబర్ 11, ప్రభాతవార్త:** ఏకో టూరిజం అభివృద్ధికి మోక్షం ఎప్పుడోనని పర్యాటకులు ఎదురు చూస్తున్నారు. ఏజెన్సీలో అడవుల అందాలను, వన్య ప్రాణులను తిలకించుటకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్ధం చర్యలు తీసుకోవడం లేదు. టూరిజం అధికారులు కూడాప్రభుత్వ బాటలోనే నడుస్తూ చేపట్టిన దాఖలాల్లేవంటున్నారు. పర్యాటక కేంద్రాలుగా లక్నవరం, రామప్ప, తాడ్వాయి వన కుటీరాలు,మేడారం, దామరవాయి చూర గొండయ్య గుట్ట, బొగత జలపాతం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు తమ ప్రసంగాలలో పదే పదే తెలిపారు. వేసవి ఎండలు కాస్తుండటంతో పర్యాటకులు వాహణాలలో దిగుతున్నారు. పస్ర, దేవునిగుట్ట, మొండ్యాల తోగు, జగలంచవాగు, కొండపర్తి అడవులు, చెట్ల కిందనే వాహనాలు నిలిపుకుంటున్నారు. అడవుల్లో పర్యాటకులకు ఏర్పాట్లు చేయకపోవడంతో నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఏకో టూరిజంలో భాగంగా వన కుటీరాలను బాగు చేస్తూ, వాటి ఆలనా, పాలన చూసినట్లయితే ప్రభుత్వానికి ఆధాయం కూడా సమకూరుతుంది. పర్యాటకులు సౌకర్యంగా ఉంటుంది. దేశ విదేశాలకు చెందిన పర్యాటకులు గుంపులు,గుంపులుగా ప్రతి రోజు వస్తున్నారు. అడవుల్లో వాహనాలు నిలుపుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. అడవిలో విహరిస్తూ వినోదాన్ని పొందుతున్నారు. అంతే కాకుండా అభయారణ్యమనేది బోర్డులకే పరిమిత మయ్యాయని ఆరోపణలు వస్తున్నాయి. తాడ్వాయి క్రాస్ వద్ద ఏ ర్పాటు చేసిన అభయారణ్యం బోర్డు పిచ్చి మొక్కలు మొలిచి కనిపించడంలేదు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు ఎకో టూరిజంపై దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## బాలసదన్ తనిఖీ చేసిన జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి విక్రమ్



**జనగామ టౌన్, నవంబరు 11 ప్రభాతవార్త :** జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కారయదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ బాలాసదన్ చిల్డ్రన్ హోం ఫర్ గర్ల్స్ ను ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా వంటగది, స్టోర్‌రూమ్ తోపాటు వారికి ఆహార సదుపాయాలు ఎలా ఉన్నాయి, లైబ్రరీ, ఆడుకోవడానికి సంబంధించిన ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలాసదన్ చిల్డ్రన్ ఫర్ గర్ల్స్ హోమ్ యొక్క రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ప్రతీ ది పిల్లలకు సంబంధించినవి ఉన్నాయా లేవా అనే పిల్లలను కూడా అడిగి తెలుసుకున్నారు. లేని వాటిని మరల వచ్చేటప్పుడు సమకూర్చుకోవాలని సూపరింటెండెంట్‌కు తెలియచేశారు. అనంతరం పిల్లల శక్తి ఎలా ఉందని, ప్రోటిన్స్ ఇస్తున్నారా, ప్రతీరోజు పిల్లలకు ఏవిధమైన ఆహారం ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వస్తున్నారా, మెడిసిన్ ఫెసిలిటీస్ ఉందా, ఆస్పత్రికి తీసుకవెళ్లడానికి ట్రాన్స్ పోర్ట్ ఉందా మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్‌తోపాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇజోష్న, బాలసదన్ గర్ల్స్ హోమ్ సూపరింటెండెంట్ బి.వేరోనికా, హోం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన పరిపాలన దక్షుడు అబ్దుల్‌కలాం ఆజాద్

### -ఘనంగా ఆజాద్ 136జయంతి వేడుకలు
### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




**మహబూబాబాద్,నవంబర్11,ప్రభాతవార్త:** దేవ విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి పరిపాలన దక్షుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని మహబూబా బాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఆజాద్ 136వ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 11ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి జాతీయ విద్యావిధానం అమలు చేశారన్నారు. వారు చేసిన సేవలకు ప్రతియేడాది 11న జాతీయ విద్యదినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయ వేత్తగా అనేక సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీసంక్షేమ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజలు సహకరించాలి

### కుల గణన విద్య,ఉద్యోగ,ఆర్థిక,ఉపాధి, సామాజిక లబ్ది కోసమే
### కాంగ్రెస్ నాయకులు వెంకన్న, రఘు



**ఏటూర్‌నాగారం, నవంబర్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో అన్ని గ్రామాల ప్రజలు సర్వేకు వచ్చినటువంటి అధికారులకు సహకరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడన వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిటమట రఘులు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణనపై ఖచ్చితమైన హామీ ఇచ్చారని కుల గణన అంటే మనమెంతో మనకంత అనే నినాదంపై ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే ద్వారా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. కుల గణన ద్వారా ఉదోగ్య,ఉపాధి, ఆర్థిక, విద్య, రాజకీయ, సామాజిక లబ్ది కోసమేనని తద్వారా ప్రజల యొక్క స్థితి గతులను తెలుసుకోవడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బంధీగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి కాంగ్రెస్ శ్రేణులు కుల గణన ప్రాధాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. బీఆర్ఎస్ శ్రేణుల మాటలు నమ్మవద్దన్నారు. సమగ్ర సర్వేలో ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యతగా సహకారం అందిద్దామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిటమట రఘులు కోరారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గోవిందరావుపేట ప్రభాతవార్త నవంబర్ 11:*



చిన్ననాటి మిత్రుడు కాగితోజు రాజకుమార్ మరణం తీరని లోటని మిత్ర బృందం సభ్యులు సోమ మల్లారెడ్డి పొదిల చిట్టిబాబు అన్నారు. సోమవారం మిత్రుడు రాజకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు రాజకుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని, అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్తమిత్రుడు దూరం అవ్వడం చాలా బాధాకరమని, భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని రాజకుమార్ తమ చిన్ననాటి మిత్రుడు అని పదవ తరగతి పసర హై స్కూల్ (1990 1991) లో చదివామని తెలిపారు. అనంతరం అతని భార్య పిల్లలకు మిత్ర బృందం సభ్యులు 50 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా రాజ్ కుమార్ ఏబీఎన్ రిపోర్టర్ గా సుదీర్ఘకాలం పని చేశారని అన్నారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు ఏనుగు రవీందర్ రెడ్డి, అంబాల మురళి ,రెడ్డి పురుషోత్తం రెడ్డి, వెంకటరమణారెడ్డి, ముంద్రాతి అశోక్, యహ్యా ఖాన్, రమేష్ బాబు, ఎలమకొండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగు చేసి లాభాలు పొందండి

**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఇంతకాలం రైతులు వాణిజ్య పంటలతో పాటు సుంగంధ ద్రవ్యాల పంటలు సాగు చేస్తూ సతమతం అవుతున్నారని ప్రస్తుతం ఆయిల్‌ఫామ్ సాగు ఎంతో లాభదాయకంగా ఉందని రైతులు ఆయిల్‌ఫామ్ పంటను సాగు చేసి ఆర్థికంగా లాబాలు పొందవచ్చని ఆయిల్ ఇంద్రస్టీస్ జనరల్ మేనేజర్ రామ్‌చరణ్ అన్నారు. సోమవారం మండలంలోని కమ్మపల్లి గ్రామంలో సతీష్‌నారాయణ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగు వలన రైతులకు తక్కువ పెట్టుబడి అవుతుందని ప్రభుత్వం నుంచి 90 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ప్రస్తుతం కొంత మంది రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేశారని అలాంటి రైతులు తమ తోటలలో ఆడమగ పూగుత్తులను 30 నెలల వరకు తీసివేయాలన్నారు. బోరాన్, మెగ్నిషియం వంటి సూక్ష్మ పోషకాలను ఆయిల్‌ఫామ్ మొక్కలకు వేయాలన్నారు. ఇంకా ఇయిల్ ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులు తమ వివరాలు అందించాలని తెలిపారు. ప్రస్తుతం టన్ను ధర రూపాయలు 19వేల వరకు ఉందని, రోజు రోజుకు ఆయిల్‌ఫామ్ ధర పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్‌తోటలను సాగు చేసేందుకు ప్రోత్సహక తరుణంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డివిజన్ అధికారి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్లు కరుణాకర్, రైతులు రంగారెడ్డి, మల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, విజయమ్మలతో పాటు మాదన్నపేట, దాసరపల్లి రైతులు పాల్గొన్నారు.





# జాతీయ స్థాయి క్రీడా పోటీలకు మూడుచెక్కలపల్లి విద్యార్థులు




**నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాల హైస్కూల్ విద్యార్థినిలు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జరిగిన రాష్ట్ర స్థాయి వాలిబాల్ కబడ్డీ క్రీడలో పాఠశాలకు చెందిన బి.నాగేశ్వరి, కే.శృతి, బి.రాజేశ్వరిలు ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో పాటు వార్డెన్ జే.వీరమ్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.దేవిలాల్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త: :**

ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి పూలను చల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డిసిపిలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. హసన్ పర్తి మండలం మునిపల్లి లో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఎస్సీ ఎస్టీ కేసుల విషయంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో . ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాల తోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూ వివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్ లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మారుమూల గ్రామాలకు టెలికం సేవలందించేందుకు చర్యలు..

## టెలి కమ్యూనికేషన్ జాయింట్ కంట్రోలర్ సీఎం సంపర్



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

మారుమూల గ్రామాలకు సైతం టెలికం సేవలందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు టెలి కమ్యూనికేషన్ జాయింట్ కంట్రోలర్ సీఎం సంపర్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో టెలి కమ్యూనికేషన్ సేవలపై బిఎస్ఎన్ఎల్, టీఫైబర్, ఎయిర్‌టెల్, జియో సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించారు. బిఎస్ఎన్ఎల్, టీఫైబర్, ఎయిర్‌టెల్, జియో సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని టెలికమ్యూనికేషన్ పరిస్థితులను పరిశీలించేందుకు టెలికమ్యూనికేషన్ శాఖ అధికారులు అకాంక్షిత్మ జిల్లాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈపర్యటనలో జిల్లా వ్యాప్తంగా టెలికం సేవల ప్రగతిని పరిశీలించి నివేదికను పంపనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సేవలు, ప్రాజెక్టులు ఆశించిన లక్ష్యాలు సాధనలో ఎదుర్కోంటున్న అడ్డంకులు, పరిష్కరానికి ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో భారత్‌నెట్ అమలు, భారత్ నెట్ వినియోగదారుల నుండి అందిన ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకుని విస్తరణకు అవసరమైన చర్యలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా 2.50లక్షల గ్రామ పంచాయతీల్లో టెలికం సేవలు విస్తృత పరచడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2.14లక్షల గ్రామ పంచాయతీలకు టెలికం సేవలు అందుబాటులోకి వచ్చాయని, మిగిలిన గ్రామ పంచాయతీల్లో అటవీ తదితర సమస్యలు అనుమతులు రావాల్సి ఉన్నదని, త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించి టెలికాం సేవలు అందుబాటులోకి తేనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాలో 189గ్రామ పంచాయతీల్లో టీ ఫైబర్ సేవలు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన గ్రామ పంచాయతీలకు టీ ఫైబర్ సేవలు అందుబాటులోకి తేవడానికి అటవీ అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. టీ ఫైబర్ సేవలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందించడానికి 1844కి.మీ మేర ఆప్టికల్ ఫైబర్ లైన్ వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1670కి.మీ పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లైన్లు పూర్తి చేయుటకు అటవీ అనుమతులు రావాల్సి ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో బిఎస్ఎన్ఎల్ 40 టవర్లు, ఎయిర్‌టెల్ 54టవర్లు ఉండగా మరో 5టవర్లు ఎయిర్‌టెల్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతానికి సెల్, అంతర్జాల సేవలు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. సమావేశంలో సిపిఓ బాబురావు, బిఎస్ఎన్ఎల్, టీఫైబర్, ఎయిర్‌టెల్, జియో తదితర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

## జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ బి సాంబశివరావు



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**

ఉద్యోగ నియామకాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అనుమతితో సోమవారం జిల్లా పరిషత్ వరంగల్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఇద్దరూ పల్లె దవాఖాన డాక్టర్లను 13 మంది స్టాఫ్ నర్స్ లను ఆర్ ఓ ఆర్ నిబంధనలతో నియమించడం జరిగినది. ఈ నియామక కమిటీలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ,డి డబ్ల్యు ఓ రాజమణి ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామ్మూర్తి ,డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు సభ్యులుగా ఉండి ఉద్యోగ నియమాకాలను పూర్తి చేసారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నియామక కమిటీ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బల్దియా ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ప్రజావాణి కార్యక్రమం



**ప్రభాతవార్త,పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** గ్రేటర్ వరంగల్ నగరంలోని శానిటేషన్ సమస్యల పరిష్కారం పై శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాల పనితీరు పై నిర్వహించిన రివ్యూ సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన నత్తనడకన సాగుతుందని అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్ ఇప్పటి వరకు పరిశీలించిన దరఖాస్తుల వివరాలను టి పి ఎస్ ల వారిగా సమీక్షించారు. శానిటేషన్ సంబంధ అంశాల పై సమీక్షించిన కమిషనర్ గ్రీవెన్స్ లో శానిటేషన్ సంబంధ ఫిర్యాదులు పెరుగుతున్నాయని, క్షేత్ర స్థాయి లో పక్కాగా పరిష్కారం జరగాలని అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1.ఇంజనీరింగ్....07 2.హెల్త్ సానిటేషన్.........07 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)..09 4.టౌన్ ప్లానింగ్....35 5.మంచినీటి సరఫరా : 09 మొత్తం = 67 గా అందాయన్ని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా. రాజా రెడ్డి, హెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## శానిటేషన్ సమస్యల పరిష్కారం పై శ్రద్ధ వహించండి

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

## ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కమిషనర్

## టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాల పనితీరు పై రివ్యూ




# పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ చేసిన ఎన్నారై




**నడికుడ,నవంబర్ 11,ప్రభాతవార్త:**
నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మోలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ బృందంతో నివాళులు అర్పించారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పాఠ్య పుస్తకం కొనుక్కో అని అన్న కందుకూరి వీరేశలింగం పంతులు ఆలోచనను ఆచరణలో పెడుతూ ప్రవాస భారతీయ వాసవి సంఘం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు దాదాపు 30 వేల రూపాయల విలువగల విలువైన కథల పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ నిర్వహించే విద్యా కార్యక్రమాలను, ప్రయోగాత్మక విద్యను, సోషల్ మీడియాలో చూసి ప్రభావితులై ముఖ పరిచయం కూడా లేకుండా వారు ఈ పుస్తకాలను పాఠశాలకు కొరియర్లో పంపించడం జరిగిందని తెలిపారు. గ్రంథాలయం నిర్వహణకు పుస్తకాలను అందించిన ప్రవాస భారతీయ వాసవి సంఘానికి ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ధన్యవాదాలు తెలియజేరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచు రాజకుమార్, బత్తుల రవీందర్, అంగన్వాడీ టీచర్స్ భీముది లక్ష్మీ, నందిపాటి సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు

### సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహాలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. సోమవారం వరంగల్ నగరం జిడబ్ల్యూ ఎంసీ లోని 24వ డివిజన్ ఫాటక్ మోహల్లా, ఎల్లంబజార్ లలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని గమనించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ప్రభాత వార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా జిల్లా మైనారిటీ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మరియు అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ )విజయలక్ష్మి, ఆర్టీవో ఉమారాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డిఆర్డిఓ పిడి కౌశల్య దేవి, జెడ్పిసిఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు నైపుణ్యాన్ని పెంచుకోవాలి



**భీమదేవరపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:**
మహిళలు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని డాక్టర్ రుబీనాఅన్నారు. సోమవారం రోజున ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో అడ్వాన్స్ బ్యూటీషియన్ ట్రైనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వంగర ఎస్సై దివ్య డాక్టర్ రుబీనా ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీ ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండి మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని పెంచుకొనిఅన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు వ్యక్తిగత నైపుణ్యతను పెంచుకొని స్వయంకృషితోఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మూల రాము బ్రిటిష్ అండ్ ట్రైనర్ అనూష డాక్టర్ ఎదులాపురం తిరుపతి ట్రైనింగ్లో పాల్గొనే మహిళలు పాల్గొన్నారు

# కలెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణ రాష్ట్ర తహశీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇక్బాల్, బండి నాగేశ్వర్ రావు, కే విక్రమ్ కుమార్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ని కొంతమంది రైతుల పేరుతో జరిపిన దాడికి, అలాగే కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పై జరిగిన దాడిని టిజిటిఏ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ప్రజాస్వామియానికి చేటు అని దీనికి నిరసనగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రేపు మంగళవారం 12 .11. 2024 నాడు జిల్లా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యి నిరసన చేపడతారని అదే విధంగా దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షను విధించాలని జిల్లా అత్యున్నత అధికారి అయిన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వం పై బాధ్యత ఉందని, చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి టిజిటిఏ ల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర నాయకులు ముహమ్మద్ ఇక్బాల్, విక్రమ్ కుమార్ బండి నాగేశ్వర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్లంబింగ్ సామాన్లు చోరీ చేసిన నిందితులు అరెస్టు

### ఎస్సై శ్రీకాంత్ సిబ్బందిని అభినందించిన ఇన్స్పెక్టర్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**



తేదీ 16/10/24 న అర్ధరాత్రి వరంగల్ ఏనుమాముల ప్రాంత పరిధి లోని 100 ఫీట్ల రోడ్డు శ్రీ పుష్ప రాజ్ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ ప్రక్కన గల శ్రీ వైష్ణవి ట్రేడర్స్ సానిటరీ దుకాణం నందు గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి తాళాలు పగలగొట్టి సుమారు 1,50,000/ రూపాయల విలువ గల ప్లంబింగ్ సామాన్లు దొంగిలించడం జరిగింది. ఈ చోరి పై షాపు యజమాని యెలుగం సతీష్ స్థానిక ఏనుమాముల స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ చోరి కేసులో పోలీసులు సోమవారం నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు అయిన 1..పల్లకొండ ఉపేందర్.. వయసు 32, కులం ఎరుకల, తండ్రి పేరు రాజయ్య, నివాసం కాశీబుగ్గ.. 2..కటకం ప్రణయ్, తండ్రి పేరు శ్రీను, 25 సం , కులం: పద్మశాలి, వృత్తి ఆటో డ్రైవర్, నివాసం కాశీబుగ్గ గా గుర్తించి నిందితుల నుండి దొంగిలించిన సొత్తును పోలీసులు రికవరి చేయడం జరిగింది. అనంతరం అరెస్టు చేసిన నిందితులను రిమాండుకు తరలించడం జరిగింది. ఇట్టి కేసును క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడమే కాకుండా చోరీ సొత్తును రికవరి చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై పోగుల శ్రీకాంత్, క్రైమ్ కానిస్టేబుల్ విజయ్ తో పాటు సిబ్బందిని ఏనుమాముల ఇన్స్పెక్టర్ ఏ. రాఘవేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** తేదీ 11.11.2024 ఉదయం 10 గంటలకు దేశయ్ పేట రోడ్ లోని మద్దెలకుంట కల్వర్టు ప్రక్కనగల కుంటలో చనిపోయి ఉన్న ఓ గుర్తు తెలియని దాదాపు 70 సంవత్సరాల వ్యక్తి మృతదేహాన్ని గమనించిన బాటసారులు ఇచ్చిన సమాచారం మేరకు మున్సిపాలిటీ జవాన్ రాసపల్లి సాంబయ్య తండ్రి పేరు ఉప్పలయ్య వచ్చి పోలీస్ స్టేషన్ ఇంతే జర్గంజ్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీ గదిలో భద్రపరిచి విచారణ చేపట్టారు. ఇట్టి మృతదేహాన్ని గుర్తించిన వారు వరంగల్ ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని ఇన్స్పెక్టర్ సుకూర్ ఓ ప్రకటనలో తెలిపారు. సమాచారం ఇవ్వవలసిన పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్లు 87126 85007 87 126 85118.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**భీమదేవరపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:** మద్యానికి



బానిసై గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ముల్కనూర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మల్లారం గ్రామానికి చెందిన నాగిళ్ల రాజు (40) ఒంటరిగా జీవిస్తూ మానసిక వేదనకు మద్యానికి బానిసై ఈనెల 10న తన వ్యవసాయ బావి వద్ద గడ్డి మందు తాగి వాంతులు చేసుకోవడంతో గమనించిన నాగిళ్ళ కొమురయ్య నాగిళ్ల శ్రీనివాస్ నాగిళ్ల కుమార్ చికిత్స కోసం 108 ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య నాగిళ్ల సుజాతఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నవని తెలిపారు. మృతుడికి కుమారుడు రాహుల్ (4) కూతురు వైష్ణవి(11) ఉన్నారు

# ధాన్యం తూకంలో కోతలు విధిస్తే చర్యలు తప్పవు

**- ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం**

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ధాన్యం తూకంలో కోతలు విధిస్తే అటువంటి వారిపై తప్పనిసరిగా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సోమవారం జిల్లాలోని జఫర్‌గడ్ మండలంలో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ధాన్యం కొనుగోలు కేంద్రాలు,



సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ తీరు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆస్పత్రులను సందర్శించి పరిశీలించారు. జఫర్‌గడ్: మండలంలోని తిమ్మంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. తేమశాతం వచ్చిన ధాన్యంను కొనుగోలు చేసి అదేరోజు తరలించాలన్నారు. ధాన్యం తూకంలో కోతలు విధిస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రంలోని సన్నరకం ధాన్యం రైతులతో మాట్లాడారు. సన్నరకం ధాన్యాఇన్న ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. అలాగే రూ.2లక్షల రుణమాఫీపై రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. కాంటాకు ముందే



ఓపీఎంఎస్‌లో రైతులు ధాన్యం వివరాలు నమోదు చేసుకొని కాంటా పూర్తవ్వగానే ట్రాక్ షీట్ అప్‌లోడ్ చేసుకొని ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. ఓపీఎంఎస్‌లో ఆయా రైతుల వివరాల నమోదు ద్వారానే రైతుల ఖాతాలో డబ్బులు వేగంగా జమ అవుతాయన్నారు.

**- పాఠ్యాంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలి..:** కేజీబీవీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి హాజరు రిజిస్టర్‌పై అధికారి కౌంటర్ సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజనపథకం రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఏడు, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున కష్టపడి ఇష్టంతో చదవాలని, ఏడవ తరగతి విద్యార్థులపట్ల సైన్స్, సోషల్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించాలని, అలాగే పదవ తరగతి విద్యార్థులలో హిందీ, గణితం పాఠ్యాంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.



అనంతరం వంటగదిని పరిశీలించి తాజా కూరగాయాలు, ఆకుకూరలు వండాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూంను తనిఖీచేసి కందిపప్పు, పల్లీల నాణ్యతను పరిశీలించి నాణ్యత లేనందున తిప్పి పంపించాలన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**- పేదలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి..:** మండలంలోని ఆస్పత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఔట్‌పేషెంట్ల రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఓపీ సేవలను మరింత పెంచాలని, సబ్‌సెంటర్ల వైద్యసిబ్బందితో మాట్లాడాలని డాక్టర్లకు సూచించారు. స్నేక్‌బైట్, రేబీస్ ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలని తెలిపారు. టీ హబ్ మిషనరీ మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని, శాంపిల్స్ శాతం పెంచాలన్నారు. జఫర్‌గడ్ మారుమూల ప్రాంతమని, గిరిజన జనాభా అత్యధికంగా ఉండడంతో పేదలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. వార్డులలో పేషెంట్లతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ హాజరును ప్రతీ రోజు ఉదయం తొమ్మిది గంటల పదిహేను నిమిషాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాధాకిషన్, తహసీల్దార్ శంకరయ్య ఎంపీడీవో సుమన్, కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వప్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత పాల్గొన్నారు.

## కులగణన దేశవ్యాప్తంగా జరపాలి

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్**

*జనగామ టౌన్, నవంబరు 11 ప్రభాతవార్త :*




దేశం లో కులగణన జరగక వెనుకబడిన కులాలు ఆర్థికంగా సామాజికంగా వెనుక బాటు గురవుతు న్నారని వారికి రాజ్యాంగ బద్ధంగా అందించే సంక్షేమ పథకాలు అందక పేదరికంలో కూరుకపోతున్నారని సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. సోమవారం సీపీఎం జనగామ పట్టణ 20వ మహాసభ కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సభకు అధ్యక్ష వర్గంగా పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి , లింగం బాల్నె వెంకటమల్లయ్య వ్యవహరించారు. సభకు ముందుగా పార్టీ పతాకాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఇర్రి అహల్య ఆవిష్కరించారు. సభకు ముఖ్యఅతిథులుగా హాజరై అబ్బాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల గురించి ప్రభుత్వం దగ్గర సరైన సమాచారం లేదని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి తగిన ప్రాతిపదిగా ఉండడం లేదని అందుకే సీపీఎం పార్టీ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి వెనుకబడిన తరగతుల సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అందులో వెనుకబడిపోయిన వారి అభివృద్ధికి తగినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలనుపెంచకుండా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యాన్ని ఆరబోసి ఉన్న మాచర్‌పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. అలాగే రైస్ మిల్లుల వద్ద మూడునుంచి నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ చేసే పద్ధతి మానుకోవాలని లేనిపక్షంలో సీపీఎం ఉద్యమాలు నిర్వహిస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తిరాజు, సాంబారాజు యాదగిరి, సింగార రమేష్, బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లాకమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త :*



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మండలానికి సంబంధించిన 24మంది లబ్ధిదారులకు 24లోల రెండువేల 784రూపాయల విలువగల చెక్కులను, అలాగే సీఎం రిలీఫ్ ఫండ్‌ను 17మంది లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్దే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిఆరు. రాష్ట్రంలో ఇంటింటి కులగణన సర్వే నిరవహిస్తున్నారని, ప్రనజలు అధికారులకు సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, తహసీల్దార్ మోహిసిన్, ఎంపీడీవోశ్రీనివాస్, డీటీ శంకర్, ఆర్ఐ శంరత్‌చంద్ర, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మారజోడు రాంబాబు, కోళ్లరవి, నామాల బుచ్చయ్య, దేవేందర్‌రెడ్డి, లోనెశ్రవన్‌కుమార్ పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

*పాలకుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం విష్ణుపురం గ్రామ సమీపంలో అనంతరెడ్డి ఇంటిముందు చెట్ల మధ్యలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు పాలకుర్తి ఎస్ఐ పవన్‌కుమార్ సిబ్బందితో కలిసివెళ్లి పేకాట ఆడుతున్న 8మంది వ్యక్తులను పట్టుకున్నారు. ఈసంఘటనలో పోలీసులను చూసి ఒకవ్యక్తి పారిపోవడం జరిగిందని, వారినుంచి రూ.3300 స్వాధీనం చేసుకోవడం జరిగింది. పోలీస్ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ సంపత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు సర్వే

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, నవంబరు 11 ప్రభాతవార్త :*



సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు సమగ్ర కుటుంబ సర్వే అని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. సోమవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలో పధ్నాల్గవ వార్డును అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వేతీరును పరిశీలించి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.



అనంతరం జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సూపర్‌వైజర్‌లు, ప్రత్యేక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు అని అన్నారు. ఏ ఒక్క ఫార్మ్‌పట్ల నిర్లక్ష్యం చేయరాదని, ప్రతీ ఫార్మ్‌ను అత్యంత జాగ్రత్తగా నమోదు చేసి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్‌రూంలను ఏర్పాటు చేయాలని, ప్రతీరోజు సర్వే నివేదికలను సమర్పించాలని, రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని, కోడ్‌ల వారీగా ప్రతిఫార్మ్‌ను క్షుణ్ణంగా నమోదు చేయాలని తెలిపారు.

**-డివైడర్ల మరమ్మతు పనుల తనిఖీ..:** పట్టణంలోని హన్మకొండ రోడ్డులో గత నెలలో వరదల కారణంగా దెబ్బతిన్న డివైడర్ల మరమ్మతు పనులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా డివైడర్లను మరింత వెడల్పుతో నిర్మాణం చేపట్టాలని, అలాగే రోడ్డుపై సెంటర్‌లైట్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



భారతరత్న, కేంద్ర తొలివిద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్‌కలాం ఆజాద్ జయంతి వేడకలను జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్‌కలాం జాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ విద్యావ్యవస్థను అబుల్ కలాం ఆజాద్ తీర్చిదిద్దారని, 11ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి జాతీయ విద్యావిధానం అమలు చేశారని ఈసందర్భంగా కలెక్టర్ గుర్తుచేశారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కలెక్టర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మన్సుర్, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతును నిలువున ముంచుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*



అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొనుగోలు కేంద్రాల వద్ద ఫోటోలకు ఫోజులిస్తున్నారు తప్పా పత్తి ధరపై సరైన సమీక్ష చేయడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువున ముంచుతున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 54 లక్షల పై చిలుకు ఎకరాలలో పత్తి సాగు చేస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో దాదాపు 50 శాతం పత్తి పంట తీసివేస్తున్నారు. పత్తి పంట ఎర్రబడడం ఎదగక పోవడం, దిగుబడి మొత్తం పడిపోవడం జరిగింది. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 70 శాతం పత్తి పంట దెబ్బతిన్నది. ప్రకృతి వైపరిత్యాల చట్టం, పత్తి రైతులకు వర్తిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తరుపున గతంలో ప్రకటన చేశాం, స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకి లేఖ కూడా గతంలో విడుదల చేయడం జరిగిందని, కానీ అధికార పార్టీ ఎమ్మెల్యే కానీ, జిల్లా మంత్రులు కానీ, ముఖ్యమంత్రి కానీ, ఎక్కడ కూడా పత్తి రైతుల సమస్య మీద సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం దుర్మార్గమన్నారు. ఇవాళ మొత్తం రాష్ట్రంలో పాడి తరువాత పత్తి పంట రెండో ప్రాధాన్యత గల ఎక్కువ విస్తీర్ణం పంట. లక్షలాది మంది రైతులు పత్తి పంట మీద పెట్టుబడి పెట్టి దివాల తీశారు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 8 నుంచి 9 క్వింటాలా దిగుబడి రావాలే కానీ 3 క్వింటాలు దాటడం లేదన్నారు. ఈ రోజు పత్తి పంట వదిలేసి మొక్కజొన్న పంట వేసుకునే పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తుందన్నారు. సీసీఐ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాష్ట్రంలో పత్తి కొనుగోలు చేయము అని రాష్ట్ర కాటన్, మిల్లర్లు ట్రేడ్ యూనియ్ వాళ్లు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. అకాల వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతిని దిగుబడి తగ్గింది ఎకరాకు ఒకటి నుంచి మూడు క్వింటాల్ కూడా దాటడం లేదు. ఈ తరుణంలో పండించిన రైతు వద్ద నుండి సిసిఐ పత్తి కొనుగోలు చేయకపోవడం రైతులను తీవ్ర ఇవ్వండి పెట్టడమే. పత్తి రైతుకు సరైన దిగుబడి రాక పండిన పంటను సీసీఐ అనేక నిబంధనలను విధించి కొనుగోలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రైతులు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నారన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి పంట కొనుగోలు చేయక పోవడం వలనల ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు తక్కువ ధరకు ఐదు వేల నుంచి ఆరు వేలకు కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి ఈ రోజు పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగింది. రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా చేయడంలేదు, రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు. కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు, రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై భవిష్యత్‌లో రైతు ఉదద్యమాన్ని తీవ్రతరం చేసి రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియజేసినప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. వ్యవసాయ అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## వరి కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*ఖానాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త*



వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుండటంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారులు, పోలీసులు, రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రైతులతో వరి కోత యంత్రాల యజమానులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వరి పొలాలు కోసేటప్పుడు వరి యంత్రాల డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి తాలు రాకుండా చూడాలని అన్నారు. వరి చేలు పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని ఆర్‌పిఎం స్పీడ్ ఎక్కువ పెట్టి తాలు రాకుండా చూడాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే సమయంలో తేమశాతం 17 శాతం దాటకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమేష్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## పత్తి వెంటనే కొనుగోలు చేసి పత్తి రైతులను ఆదుకోవాలి

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



కాటన్ అసోసియేషన్ (సీసీఐ) నిర్ణయంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతు న్నారని పత్తిని సరైన ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ఖనాజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీజన్ ప్రారంభంలో వర్షాభావం ఆ తర్వాత భారీ వర్షాలతో పత్తిచేలుజాలు పట్టిపోయాయి. తెగుళ్లు, చీడపీడల బెడద కూడా ఈ సారి తీవ్రంగా ఉందన్నారు. ఫలితంగా దిగుబడి ఎకరానికి 10- 12 క్వింఆళ్లకు బదులు 5- 6 క్వింటాళ్లకు పడిపోయిందన్నారు. ఒకపక్క పంట దిగుబడి తగ్గి ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీలు ఖర్చులు ఎక్కువైపోయి ఆర్థిక భారంతో ఆందోళన చెందుతున్న రైతన్నలు పండించిన ఆ కాస్త పంట నైనా అమ్ముకొని పంట పెట్టుబడి కొరకు చేసిన అప్పులు కొంత మేరకైనా తీరుద్దామనే లోపే సీసీఐఎల్ 1, 2, 3 నిబంధనలు పెట్టడం వలన సోమవారం నుండి జిన్నింగ్ మిల్లర్ల సమ్మెతో కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతు సోదరులు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులను ఆదుకుంటున్నామని గొప్పలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస పత్తి రైతుల సమస్య మీద ఒక అవగాహన లేకుండా గాలికి వదిలేశారన్నారు. తెలంగాణ జిన్నింగ్ మిల్లులు అసోసియేషన్ వారి కొనుగోలు బందు పెట్టడంతో రైతు సోదరులు రోడ్డు మీద పడే పరిస్థితి కల్పించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనువిప్పు కలిగి వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి పత్తిని కొనుగోలు చేయించి రైతు సోదరులను ఆదుకోవాలని, ఒక రైతు బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## స్థలాన్ని ఆక్రమించారంటూ తహసీల్దార్‌కు ఫిర్యాదు

*చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారంటూ ఎంసిపిఐయు సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట బస్టాండు స్థలాన్ని సమీపంలోని కొమురవెల్లి కార్తిక్ అనే వ్యక్తి ఆక్రమించాడన్నారు. గతంలో వచ్చిన వారసత్వ భూమితో పాటు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారన్నారు. దీనిపై అధికారులు, విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంసిపిఐయు మండల బాధ్యుడు కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కలకోట్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలి

*నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని పట్టణ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు గందు రవి డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఉపకార వేతనాలు గడిచిన ప్రభుత్వం గాని, ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికి చెల్లించలేదు. దీని కారణంగా బడుగు బలహీన విద్యార్థి, విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్న విద్య కోసం కొందరు, విదేశీ విద్య కోసం కొందరు, ఉద్యోగాలలో చేరిన కొందరు తమ సర్టిఫకెట్స్ కోసం వారి వారి కళాశాలలకు వెళ్లి సంప్రదించగా విద్యార్థుల ఉపకార వేతనాలు మంజూరి కాలేదని ఫీజులు చెల్లించాలని లేని యెడల సర్టిఫికెట్స్ ఇవ్వమని ఖరాఖండిగా చెబుతున్నారు. దీని కారణంగా ఎంతో మంది విద్యార్థులు తమ ఉపాధిని కోల్పోయి కొందరు, ఉన్నత చదువులు కోల్పోయి కొందరు తమ ఆస్తులను అమ్ముకొన విదేశాలకి విద్యకు వెళ్లిన కొందరు అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా ఇంచార్జి సోల్తి సారయ్య మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ కులా పాలనకు దూరము కావడం ఒకటైతే బీసీయేతర కులాలు రాష్ట్రాన్ని పాలించడమే ఉపకార వేతనాలు పెండింగ్‌లో పడ్డాయన్నారు. ఇదంత పాలకుల కుట్రనన్నారు. ఉన్నత చదువులు, విదేశీచదువులు, ఉద్యోగాలలో వెనుకబడుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తి రవి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేషం, ఐక్యవేదిక అధ్యక్షులు పంజాల వెంకట్, జిల్లా నాయకులు గోపగాని వెంకన్న, మద్దెల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 11, ప్రభాతవార్త*



సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడివో డా.అరుందతి అన్నారు. మండల కేంద్రం చాపలబండ గ్రామంలో సోమవారం ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సమగ్ర సర్వేను ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎన్యుమనేటర్లు శ్రీదేవి, సుమలత, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, శోభ, సుమలత, శత్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తాం

*దుగ్గొండి, నవంబర్ 11, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, మందులు, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. వారికి పలు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు మంజుల, యూడీసీ రవీందర్, ఏఎన్ఎంలు, ప్రభావతి, విజయ, రజిత, సరస్వతి, ఆశాలు, శ్రీమాత, సరళ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

*చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త*



తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘ టన మండల ంలోని సూరిపల్లి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పాల కుర్తి లక్ష్మీనారాయణ అనే గీతా కార్మికుడు రోజు మాదిరి కుల వృత్తిలో భాగంగా కళ్ళు గీసేందుకు తాటివనం వెళ్లాడన్నారు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన బాధితుడిని వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు అన్నారు. గాయపడిన బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

## -పాల్గొన్న జిల్లా కలెక్టర్, భూపాలపల్లి ఎమ్మెల్యే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసీ కార్యాలయంలో సోమవారం ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నివాళులర్పించారు. భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను జిల్లా బిసి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, భూపాలపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశ విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా దేశ ప్రజలకు ఆజాద్ ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. అబుల్ కలాం ఆజాద్ జాతీయ విద్యా విధానం అమలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అబుల్ కలాం ఆజాద్ సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 వతేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మైనార్టీ వర్గాల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, జిల్లా అధికారులు, మైనార్టీ సంఘ నాయకులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌరసరఫరాలు, పౌరసరఫరాల సంస్థ, సహకార శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పిఏసిఎస్, ఐకేపికి కేటాయించిన అన్ని సెంటర్లను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని సూచించే విధంగా అలాగే విడివిడిగా కేంద్రాల ఏర్పాటుతో పాటు గుర్తించడానికి వీలుగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు ఉండేలా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సంఘానికి సంబంధించిన అన్ని సెంటర్లను యాప్‌లో వెంటనే రిజిష్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్‌లలో ఏఈఓచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం సమగ్ర వివరాలు సేకరించాలి

## సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

మల్హర్ రావు, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తాడిచర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం నుండి ఎలాంటి అవకతవకలు లేకుండా పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు వెళ్లిన ఎన్యూమరేటర్స్ లకు ప్రజలు పూర్తిగా సహకరించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్, అవినాష్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్ సుందర్, ఎంపీఎస్ఓ శివ కృష్ణ, సూపరిండేటెండ్ శ్రీరామ మూర్తి, సిఆర్పీ సబిత తదితరులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

జనగామ టౌన్, నవంబరు 11 ప్రభాతవార్త :




దేశ విద్యావ్యవస్థను పటిష్టం చేయడంలో మౌలానా అబుల్‌కలాం చేసిన కృషి చిరస్మరణీయమని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం మైనార్టీ సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు అధ్యక్షత వహించగా, మున్సిపల్‌చైర్‌పర్సన్ జమున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి విద్యావ్యవస్థ బలోపేతానికి అబుల్ కలాం ఆనాడే పునాది వేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆజాద్‌ను ప్రతీ విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్ సమద్, కో ఆప్షన్ సభ్యుడు మసి ఉర్‌రహమాన్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు జమాల్‌షరీఫ్, అజీమ్, కళాశాల కోఆర్డినేటర్ వీరస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

పాలకుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలంలోని పెద్దతండ బి అయ్యంగార్‌పల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సెంటర్లు కేటాయించిన ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించిన సెంటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీఎం నరేందర్, ఆర్ఐ రాకేష్, సీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు తక్షణ చర్యలు చేపట్టాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజావాణిలో వచ్చిన సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులు ఎండార్స్‌మెంట్ చేశామని తెలిపారు. మొత్తం 57దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన కన్ను గాయపడగా ఇటీవలే తన కంటిని శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ మేరకు జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లిలో వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని పరామర్శించారు. కలిసిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, మండల నాయకులు సాదు నర్సింగరావు, కడగండ్ల యాకయ్య, బోడ రవి, గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెపిల్లల మృతి

బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :



కుక్కలు దాడిచేసిన సంఘటనలో గొర్రెపిల్లలు మృతిచెందిన సంఘటన మండలంలోని లింగంపల్లి గ్రామశివారు పుల్లగుడలో చోటుచే సుకుంది. మండలంలోని లింగంపల్లి గ్రామశివారు పుల్లగూడకు చెందిన మేడబోయిన (నాగనర్సు) బుచ్చయ్య ఇంటివద్ద గొర్ర దొడ్డిలో కుక్కలు దాడిచేయడంతో 15గొర్రెపిల్లలు మృతిచెందగా ఐదు గొర్రెపిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి. వీధి కుక్కల వల్ల తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులు లబోదిబోమన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని లింగంపల్లి ప్రజలు కోరారు.

# తప్పుడు కథనాలు రాసేవారిపై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు**

**-మహ్మద్ రఫి**

**-జిల్లా ఎస్పికి పిర్యాదు చేసిన ఉద్యోగులు**



మహబూబాబాద్,నవంబర్11,(ప్రభాతవార్త:

తప్పుడు వార్త కథనాలు రాసి అధికారులను ఇబ్బంది పెట్టేవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి కోరారు. సోమవారం తెలంగాణ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, అన్ని విభాగాల ఉద్యోగులు భోజన విరామ సమయంలో కలెక్టరెట్ ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పికి సంబందిత పిర్యాదును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలో జిల్లా నుండి లాంగ్‌లీవ్ పెట్టి పోనున్న సమాచార పౌరసంబంధాలశాఖ జిల్లా అధికారి అని తప్పుడు వార్త శీర్షిక రాసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారిపై ఇలాంటి వార్తలు రాయడం ద్వారా నిజమైన జర్నలిస్టులకు ప్రజలకు అప్పుడు సమాచారం వెళ్తుందన్నారు. ఏదైనా శాఖాపరమైన వార్త రాసేముందు సంబందిత అధికారి శాఖ హెచ్ఓడి ద్వారా వివరణ తీసుకొని వార్త రాయాల్సి ఉంటుందన్నారు. గత కొంతకాలంగా కొంతమంది జర్నలిస్టులమని చెప్పుకుంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలస్థాయి అధికారులను, తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులను, అధికారులను, సిబ్బంది వ్యక్తిగత విషయాలపై ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్‌లపై అనేక తప్పుడు వార్తలు నిరాధారమైనవని రాస్తున్నారన్నారు. ఎలాంటి అర్హతలు లేకున్నా తప్పుడు వార్త కథనాలు రాస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, టిజివో ప్రధాన కార్యదర్శి కొప్పు ప్రసాద్, తహశీల్దార్లు సునిల్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, నారాయణమూర్తి, డిపిఆర్‌వో రాజేంద్రనప్రసాద్, డిజివో డాక్టర్ నరేష్, ట్రెజరీ ఎన్‌జీవోస్ నాయకుడు వెంకన్న, ఫిరోజ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# కొనుగోలు కేంద్రాలు లేక రైతుల ఆక్రందనలు

**-రైతుల సమస్యలు నాయకులకు పట్టవా**

**-ఎమ్మెల్యే చోరవ చూపాలంటున్న రైతులు**

కురవి,నవంబర్11,(ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తుండగా కురవి మండలకేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయలేదంటూ రైతులు ఆక్రందనలు వ్యక్తం చేస్తున్నారు. చుట్టూప్రక్కల అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతున్నా కురవిలో మాత్రం ప్రారంభంచేయడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న నాయకులకు రైతుల సమస్యలు పట్టావా అని రైతులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని పలువురు రైతులు మండిపడుతున్నారు. అధికారపార్టీ నాయకులు రైతులకు అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి రాగానే రైతులను పూర్తిగా విస్మరిస్తున్నారని అంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే చోరవ చూపి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తేమశాతం తక్కువగా ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతుల వద్ద పట్టాదారుపాస్‌పుస్తకాలు లేకున్నా బ్యాంకు ఖాతా వివరాలు తీసుకొని రైతులకు ప్రభుత్వం అందించే రూ.500బోనస్ అందజేయాలన్నారు.

# వేల్ఫేర్ బోర్డు నిధులు కాజేయడానికే బోగస్ హెల్త్‌క్యాంపులు

మరిపెడ,నవంబర్11,(ప్రభాతవార్త:

కార్మికుల వెల్ఫేర్‌బోర్డు నిధులు కాజేయడానికే హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తున్నారని భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షుడు కొంద్ర ఉప్పలయ్య ఆరోపించారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం కార్మిక వెల్ఫేర్‌బోర్డులో ఉన్న నిధులను కేటాయించడానికే ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీల హెల్త్ క్యాంపును నిర్వహించగా అడ్డుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందులు ఇవ్వకుండా, వైద్యులు లేకుండా హెల్త్‌క్యాంపులు ఎవరికి ఉపయోగపడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను స్వాహా చేయడానికి చేస్తున్న కుట్రలో భాగమే అన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారికి హెల్త్‌క్యాంపులు ఇవ్వాలన్నారు. ప్రైవేట్ హెల్త్‌కేర్‌లను ప్రోత్సహించి సుమారు 325కోట్లు దేశవ్యాప్తంగా వెల్ఫేర్‌బోర్డు నుండి కాజేసినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జినక రామ్మూర్తి, జినక సైదులు, వెంకన్న, రాములు, పరుశురాములు, బాలకృష్ణ, ఏకస్వామి, చంద్రయ్య, మంగమ్మ, పార్వతి, ఎల్లమ్మ, మైసయ్య, ఉపేందర్, వెంకన్న, జినక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,నవంబర్11,(ప్రభాతవార్త:



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. మద్య దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏగ్రేడ్ రకం కింటాకు వరి ధాన్యం 2320, సాధారణ రకం రూ.2300 ఇస్తుందన్నారు. అంతేగాకుండా సన్నధాన్యానికి అదనంగా మరో 500బోనస్ కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు యుగంధర్‌రెడ్డి, తాజుద్దిన్, శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష, రాంలాల్, వెంకన్న, నరేష్, ఎల్లయ్య, బోడ వీరాసింగ్, తహశీల్దారు దొడ్డారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,నవంబర్11,(ప్రభాతవార్త:




క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమేనని ఓడిన వారు గెలుపు కోసం కృషిచేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మున్సిపలిటి పరిధిలోని సోసల్ వెల్ఫేర్ గురుకుల బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన సోషల్‌వెల్ఫేర్ సొసైటి 4వ జోన్, 10వ జోన్, క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలతో యువతకు శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. స్నేహబావం కలుగుతుందన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తేనే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు యుగందర్‌రెడ్డి, తాజుద్దిన్, రాంలాల్, యాదగిరిరెడ్డి, అంబరీష, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నల్లెల గ్రామపార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కురవి,నవంబర్11,(ప్రభాతవార్త:



మండలంలోని నల్లెల బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణమూర్తిని వచ్చే ఎన్నికల్లో పోటీచేయవద్దంటూ తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేయవద్దని కాంగ్రెస్ నాయకుడు బండి మల్లయ్య తనను హెచ్చరించి తీవ్రంగా గాయాలపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సోమవారం కృష్ణమూర్తిని పరామర్శించారు. ఆయన వెంట బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, దీపక్, సైదులు, ఉప్పలయ్య, సంజీవ్‌నాయక్, కిరణ్, శ్రీను, మంగిలాల్ తదితరులు ఉన్నారు.

# టిటిడి బోర్డు డైరెక్టర్‌ను సన్మానించిన టిడిపి శ్రేణులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్11,(ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిటిడి బోర్డు డైరెక్టర్‌గా నన్నూరి నర్సిరెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం మహబూబాబాద్ టిడిపి నాయకులు కొండపల్లి రాంచందర్‌రావు, వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్‌లు హైద్రాబాద్‌లోని ఎన్.టి.ఆర్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్యఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎం పోస్టుల భర్తీ

మహబూబాబాద్ టౌన్,నవంబర్11,(ప్రభాతవార్త:

జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఎం పథకంలో భాగంగా ఆరు క్యాడర్ల పోస్టులకు 1:3రేషియోలో ఈ నెల 6న సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేయగా వారిలో మెరిట్ ప్రకారం సోమవారం ఎంపికైన అభ్యర్థులను కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీదర్ ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం(ఆర్‌బిఎస్‌కె) కింద ఏడు వైద్యాధికారుల పోస్టులకు గాను ఆరుగురు కౌన్సిలింగ్‌కు హాజరైనట్లు తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ ఒకరు, ఫార్మసిస్ట్ ఒకరు, రేడియోగ్రాఫర్ ఒకరు, క్వాలిటి కంట్రోల్ మేనేజర్ ఒక్కరు, సపోర్టింగ్ స్టాఫ్ ఒకరు కౌన్సిలింగ్‌కు హాజరై నియామక పత్రాలు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రాములు, వైద్యఆరోగ్య కార్యాలయ సూపరింటెండెంట్ వలీ మహ్మద్, సీనియర్ అసిస్టెంట్ రాధిక, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల సందర్శన : కలెక్టర్

నెల్లికుదురు, నవంబర్ 11, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం సందర్శించిన అనంతరం మార్కెట్ గోడౌన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఏలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కొనసాగించాలని, కొనుగోలు చేసిన ధాన్యంను రవాణా చేయు విషయంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వార డబ్బులు పడేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సన్న దాన్య, దొడ్డు దాన్యం రాశులు వేర్వేరుగా రైతులు



పోసే విధంగా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహణ కల్పించాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పించాలని నిర్వాహాకులకు సూచించారు.

## తొర్రూరు వార్త

## సభ్యత్వ నమోదులో ముందంజలో నల్లబెల్లి మండలం

నల్లబెల్లి, నవంబర్ 11, (ప్రభాతవార్త)



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నల్లబెల్లి మండలం ముందంజలో ఉందని నర్సంపేట నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి డా. కంభంపాటి పుల్లారావు అన్నారు. సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడి దేశంలో ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రైతు సంక్షేమ పథకాలు రైతు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరను అందించడమే కాకుండా రైతుల నుంచి గిట్టుబాటు ధరను అందించడమే కాకుండా రైతుల నుంచి సేకరించిన ధాన్యమును కేంద్ర ప్రభుత్వమే కొంటున్నది కావున రైతులందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులందరికి విజ్ఞప్తి చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన విద్య ప్రయోజనాలు, ఆయుష్మాన్ భారత్, రేషన్ బియ్యం 60 ఏళ్ల నిండిన వారికి ఐదు లక్షల ఇన్సురెన్స్ కార్డులు, దేశ ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్నటువంటి పథకాలు దేశ ప్రజలందరు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలను ఇచ్చి గద్దెనెక్కినంక ఆ గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు వేముల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, నియోజకవర్గ నాయకులు వనపర్తి మల్లయ్య, దేవరుప్పుల శేఖర్, నల్లబెల్లి బూత్ అధ్యక్షులు వేముల బిక్షపతి, లక్ష్మయ్య, గణేష్, కొండపూర్ బూత్ అధ్యక్షులు కుంజ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాలు, మట్టి లేకుండా, తేమ శాతం 17

నెల్లికుదురు, నవంబర్ 11, (ప్రభాతవార్త)

తేమశాతం 17కు మించకుండా, తాలు, మట్టిలేకుండా శుభ్రంగా వరిధాన్యంను రైతులు తీసుకొచ్చేలా నిర్వహాకులు చూసుకోవాలని స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక ఎటితోపాటు ఏఈఓలు, పిఏసిఎస్, ఐకెపి శాఖలతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ.... సన్న, దొడ్డు రకం వరిధాన్యం రాశులను వేర్వురుగా పోయాలని, వరికోత కోస్తున్నప్పుడు వరికోత మిషన్ ఆర్‌పిఎం 18..20 ఉండేలా రైతులు చూసుకోవాలని, ప్రభుత్వం సన్నధాన్యంనకు రూ. 5వందలు భోనస్ ఇస్తున్నందున దాన్యంను శుభ్రపర్చే విదంగా చొరువతీసుకోవాలని పలు సూచనలు, సలహాలు అందచేశారు.

## గ్యాస్‌లను సెంటర్ల పేరుమీదకు మార్చాలి

నెల్లికుదురు, నవంబర్ 11, (ప్రభాతవార్త)



అంగన్‌వాడీ టీచర్ల పేరుమీద ఉన్న గ్యాస్‌లను అంగన్‌వాడీ సెంటర్ల పేరుమీదకు మార్చాలని కోరుతూ తొర్రూరు సిడిపిఓ కమలాదేవికి వినతిపత్రం అందచేసినట్లు బిఆర్ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గుండు సులోచన, తొర్రూరు ప్రాజెక్టు అధ్యక్షురాల మద్ది విజయ తెలిపారు. సోమవారం తొర్రూరు కార్యాలయంలో వినతిపత్రం అందచేసిన అనంతరం వారు మాట్లాడుతూ.... అంగన్‌వాడీ టీచర్లకు ప్రతినెల 5వరకు వేతనాలు అందేలా చొరవచూపాలని, నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి సూపర్‌వైజర్ చిన్న, చిన్న విషయాలకు వేతనాలు కట్‌చేస్తున్నారని, దీనితో ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు కేటాయించి మరుమత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ప్రాజెక్టు కార్యదర్శి సరోజన, జ్యోతి, కవిత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

ఇనుగుర్తి, నవంబర్ 11, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1981..82 విద్యా సంవత్సరం విద్యనభ్యసించిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 2వందల మందికి టై, బెల్టులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రూపారాణి, పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వద్దిరాజు మోహన్, గంజి తిరుపతి రెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, సంఘం శ్రీరంగం, బత్తిని రాములు, ఉపాధ్యాయులు రాజేందర్, ప్రణయ్, యాకయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య ప్రతిబింబం చూపరులకు ఆనందం

చిన్నగూడూరు, నవంబర్ 11, (ప్రభాతవార్త)



చిన్నగూడూరు మండల కేంద్రంలో సోమవారం సూర్యోదయం సమయంలో స్థానిక ముత్యాలమ్మ చెరువు వద్ద సూర్యుని ప్రతిబింబం నిండుచెరువులో చూడడానికి ఎంతో అందంగా, ఆహ్లాదంగా కనువిందు చేసింది. చిన్నగూడూరులో జన్మించిన మహాకవి దాశరథి రంగాచార్య తన ఆత్మకథ జీవనయానం నవలలో ఈ చెరువు అందాల గురించి అద్భుతంగా వర్ణించాడు. తూర్పుదిక్కున ఉంది ఒక శక్తి చెరువు. ఉదయాన్నే కనబడు ఒక అద్భుత చిత్రం.. ఉదయించే సూర్యుడు లేలేత కిరణాలు అలలపై కదులుతూ వొడ్డుకు చేరేను నీటి పవనాలు.. అటువంటి అద్భుత చిత్రం మన ముత్యాలమ్మ చెరువులో కనువిందు చేసింది .సాక్షాత్తు సూర్యుడే నీటిలో నుండి ఉదయించినట్టు సూర్య ప్రతిబింబం కనిపించడంతో ఆ చిత్రాన్ని తమ ఫోన్‌లో బందించి ఆనందంలో మునిగిపోయారు. కార్తీకమాసం చెరువులో స్నానమాచరించి సూర్యనమస్కారం చేసుకుంటే పుణ్యలోక ప్రాప్తి కలుగునని పూర్వీకుల నమ్మకం.

## సిపిఎం పార్టీలో చేరికలు

నెల్లికుదురు, నవంబర్ 11, (ప్రభాతవార్త)



ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరినట్లు సిపిఎం నాయకులు ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్ తెలిపారు. సోమ వారం మండల కేంద్రంలోని శివశంకర్ రైస్‌మిల్లు ఆవరణలో పార్టీ 7వ మహాసభ కార్యక్రమాలను నిర్వహించగా, ఈ మహాసభ అధ్యక్షులుగా ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్ వ్యవహారించగా, ఈ సమావేశాలకు మహబూబాద్ సిపిఎం కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న హాజరై ప్రసంగించారు. అనంతరం వారి చేతుల మీదుగా సిపిఎం పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో నైనాల గ్రామానికి చెందిన దండంపల్లి కొంరయ్య, మయ్య ఐలయ్య, చెడుపాక వెంకన్నలు చేరారు. పెరుమాండ్ల తిలక్‌బాబు, బోడ మంగ్యా నాయక్, సత్యనారాయణ, తోల యాకయ్య, బాణాల యాకయ్య, నల్మాన, ఏకాంతం, రామరాజు, సమ్మయ్య, ఉప్పలయ్య, పుల్లయ్య, యాకోబు, జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి నక్క సైదులు, మచ్చ వెంకన్న, శ్రీనివాస్, హరిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, నవంబర్ 11, (ప్రభాతవార్త)

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ఏడీఏ దామోదర్ రెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో సోమవారం పత్తి, వరి, మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారులతో సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. రైతులు విత్తనాలు విత్తే ముందు మంచి విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులు సుస్థిర వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయన్నారు. కాగా మహ్మదాపురంలో పంటలను వ్యవసాయ అధికారి మాధవి పరిశీలించారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వైజయంతి, హనుమంతు, రైతులు పాల్గొన్నారు.

## దుర్వాసన నుండి విముక్తి కల్పించాలని తొగర్రాయి గ్రామస్తుల వినతి

దుగ్గొండి, నవంబర్ 11, (ప్రభాతవార్త)

మండలంలోని తొగర్రాయి గ్రామంలో నిర్మించిన అక్షర పౌల్ట్రీ ఫామ్ నుంచి దుర్వాసన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడీవో డాక్టర్ అరుంధతికి, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పౌల్ట్రీ ఫామ్ దుర్వాసనతో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వ్యవసాయ పనులకు కూలీలు ఎవరు రావడం లేదన్నారు. మరో నూతన నిర్మాణం చేపడుతున్నా అక్షర పౌల్ట్రీ యాజమాన్యంకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, తగు చర్యలు తీసుకోవాలని తొగర్రాయి గ్రామ ప్రజలు ఎంపిడీవోకు, డిప్యూటి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు.



## ఉమ్మడి జిల్లాల సదస్సులను విజయవంతం చేయండి

*కొత్తగూడెం నవంబర్ 11 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీ హక్కుల పోరాట సమితి,తుడుందెబ్బ, ఉద్యమ బలోపేతం, ఆదివాసీ ల భారత రాజ్యాంగ హక్కుల చట్టాల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలను ఉద్యమం లో మమేకం చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సదస్సు ఉట్నూర్ లో ఈ నెల 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాద్రి కొత్తగూడెం లో ఈ నెల 30న ఉమ్మడి వరంగల్ లో డిసెంబర్ మొదటి వారం,హన్మకొండ అంబేద్కర్ భవన్ లో ఉమ్మడి కరీంనగర్,జిల్లా కేంద్రం లో డిసెంబర్ 7న ఉమ్మడి నిజామా బాద్ జిల్లా కేంద్రం లో డిసెంబర్ 13 న నిర్వహించడం జరుగుతుందని అనంతరం రాష్ట్ర మహా సభలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని సోమవారం కొత్తగూడ గ్రామ పంచాయితీ ఆవర్ణ లో జిల్లాల మహాసభ ల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ మహా సభల విజయవంతం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, అనుబంధ సంఘాలైన ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ ఉద్యోగుల సంఘం,ఆదివాసీ మహిళా సంఘం,ఆదివాసీ రైతు సంఘాల నాయకత్వం తో పాటు ఆదివాసీ ప్రజా ఉద్యమ నాయకులు ప్రజా స్వామిక వాదులు కలసి రావాలని ఈ సదస్సుల ను విజయవంతం కోసం పాటుపడాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి,పిలుపునిచ్చారు కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా మండల నాయకులు సిద్దబోయిన సంజీవ్ ,అలెం జంపయ్య, ఈక విజయ్ కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు బూర్క పవన్,పులసం శివకృష్ణ,వట్టం కౌశిక్,బొల్లి సుశాంత్,బంగారి చరణ్ లు పాల్గొన్నారు






## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

### మార్కెట్ గిడ్డంగులు పరిశీలించిన కలెక్టర్

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*

జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు విషయంలో, ఖరీదు చేసిన ధాన్యాన్ని గిడ్డంగులకు తరలించే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. కేసముద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వారా డబ్బులు అందేలా చూడాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయాధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేసారు. ధాన్యంను గిడ్డంగులకు రవాణా చేయడంలో కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి ధాన్యం సేకరించాలని, నిర్ధేశిత తేమ శాతాన్ని పరిశీలించి ధాన్యం తీసుకోవాలని, కేంద్రాల్లో సరిపడినన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్యాడీ క్లీనర్లు, రైతులకు తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలని, ఈ దిశగా సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లయ్ డిఎం కృష్ణవేణి పాల్గొన్నారు.



## వ్యవసాయ కూలీలకు 12000 జీవన భృతి ఇవ్వాలి

*కొత్తగూడెం నవంబర్ 11 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు రూ.12000 వేతన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి గొంది సమ్మయ్య అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించన కరపత్రం సోమవారం మండల క్న్రేద్రం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా నవంబర్ 10 నుండి 24 వరకు గ్రామాలలో విస్తృత ప్రచారం, 25నుండి 30 వరకు మండల, డివిజన్ కేంద్రాలను ఆందోళన కార్యక్రమం,డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ మందు ధర్నాలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్ధ ఆకలతో జీవిస్తున్నారని అన్నారు. . కంగాల పాపయ్య, పూనెం ప్రభాకర్, ల్యాదల్ల రాజు, ముద్దరిబోయి కొమ్మలు, రాజబోయిన రాజు సువర్ణపాక నాగేశ్వరావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు వెడల్పు పనులు ఉపసంహరించుకోవాలి

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*



కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి విలేజి కేసముద్రం వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనులను ఉపస ంహ రించుక ోవాలని, దుకాణదారులు, ఇళ్ల యజమానులకు నష్టం చేయవద్దని ఆయా ప్రాంతాలకు చెందిన స్థానిక వ్యాపారులు, ఇళ్ల యజమానులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం తహసిల్దార్‌కు వారు వినతిపత్రం అందజేసారు. అంబేద్కర్ సెంటర్ నుండి విలేజి కేసముద్రం వరకు ఉన్న రోడ్డును 100 ఫీట్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని చేపట్టిన ప్రతిపాదనల వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లు, దుకాణాలు తాము పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మార్కెట్ రోడ్డులో మార్కెట్ ప్రహరీకి ఆనుకొని ఉన్న దుకాణాలు, అంబేద్కర్ సెంటర్‌లోని దుకాణాలు, విలేజి కేసముద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లు ఈ రోడ్డు వెడల్పు పనులతో తొలిగించే అవకాశం ఉందని అన్నారు. రోడ్డు అభివృద్ధి పనుల వల్ల చిరువ్యాపారాలు చేసుకొని బ్రతుకుతున్న పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కుటుంబాలవారు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేసారు. ఎవరికి ఎలాంటి నష్టం లేకుండా రోడ్డును 100 ఫీట్లుగా కాకుండా 60 ఫీట్ల రోడ్డుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, వీర్ల గోపాల్, ఎండి సర్వర్, బ్రాహ్మణపల్లి రవి, చెవల సాయి, తాళ్లపల్లి రవి, బానోతు శంకర్, శామకూరి నర్సయ్య, అంగోతు మంగీలాల్ పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి చెరువులో రైతు మృతి

*కొత్తగూడ నవంబర్ 11 ప్రభాతవార్త*

చేపల వేటకు వెళ్లి చెరువులో రైతు బోడ శ్రీను 46 మృతి చెందిన సంఘటన రౌతు గూడెం తండాలో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. జగ్గారావు కుంటలో చేపల వేటకని వెళ్లి వల చుట్టుకొని మృతి చెందాడు అతని భార్య శారద, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుశకుమార్ తెలిపారు

## కేసముద్రం లయన్స్‌క్లబ్‌కు అవార్డు

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*



పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేసముద్రం లయన్స్‌క్లబ్ శాఖకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈమేరకు వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన గ్లోబల్ యాకక్షన్ టీం 1.5 మిలీనియం కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లయన్స్ డైరెక్టర్ గట్టమనేని బాబురావు చేతుల మీదుగా కేసముద్రం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అవార్డు అందుకున్నారు. కేసముద్రం శాఖ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలను విస్తృతం చేయాలని బాబురావు కోరినట్లు మండలశాఖ అధ్యక్షుడు మామిడి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఊకంటి యాకుబ్‌రెడ్డి, ప్రభు కిరణ్, సుధాకర్, కె రమేష్, రాముగౌడ్, రమేష్‌నాయుడు పాల్గొన్నారు

## కుటుంబ సర్వే చేసే వారిపై ఒత్తిడి తగ్గించాలి

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చేసే ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య కోరారు. ఈమేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓను కలిసి సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి చేసారు. . ఉదయం పూట పాఠశాలలో విధులు నిర్వహించి ఆ తర్వాత సాయంత్రం 5 గంటల వరకు సర్వే చేయాలని ఉండగా ఆ సమయంలో 5 నుండి 6 కుటుంబాల సర్వే మాత్రమే సాధ్యపడుతుందని, సర్వే ప్రశ్నావళి పూర్తి చేయడానికి ఒక్కొక్క కుటుంబానికి 45 నిమిషాలు వెచ్చించాల్సి వస్తున్నదన్నారు. ఈ విధంగా సర్వే పూర్తి చేయాలంటే ఒక్కొక్క ఎన్యు మరేటర్‌కు సువ వారు 40 రోజుల సమయ ం పడుతుందని, ఎన్యు మరేటర్ల సంఖ్య పెంచిన ట్లయితే పనిభారం తగ్గి సకాలంలో సర్వే పూర్త వుతుందని అన్నారు. సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియలో కూడా ఉపాధ్యాయులను వినియోగించుకుంటామనడం సరైంది కాదన్నారు. ఇప్పటికే విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని, ఇంకా నష్టం కలిగించే ప్రయత్నం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్, కార్యదర్శి నర్సింహరాజు, ఊట్కూరి ప్రణయ్, వీసం నర్సయ్య పాల్గొన్నారు.

## సర్వే పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్ నమ్మవద్దు

*కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త*



ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే కొనసాగుతున్నందున సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని మహ బూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య కోరారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మురళీధర్‌రాజుతో కలిసి ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సర్వే కొరకు ప్రభుత్వ అధికారులే నేరుగా ప్రజల వద్దకు వస్తారని, ఫోన్ల ద్వారా ఎవరు సంప్రదించరని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని ధృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సర్వే పేరుతో ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు వస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. కొంతమంది సర్వే కొరకు వచ్చామని చెప్పి ఆధార్, పాన్‌కార్డులకు సంబంధించిన పత్రాలు చూపించాలని, లేదంటే తాము పంపించే లింక్‌లు క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నమ్మించి మోసాలకు పాల్పడుతు వాట్సప్‌కు వెబ్ లింకులు, ఎపికె లింకులు కూడా పంపిస్తారని, ఇలాంటి వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఆన్‌లైన్ మోసాలు జరిగినా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

## టియుడబ్ల్యుజె ప్రతినిధుల పరామర్శ

*గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త*



టియుడబ్ల్యుజె(ఐజెయు)కు చెందిన సభ్యుడు పెరుమాండ్ల శ్రీనివాస్ సమీప బంధువు (బావమరిది) గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన నాగుల మహేందర్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం ఆ సంఘం మండలశాఖ అధ్యక్షుడు గుర్రం యాకంబ్రం ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటం వద్ద పూలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గూడూరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూడా నాగుల ఉపేందర్ కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందజేసారు. ఆయన వెంట చీదురు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంజయ్ ఇటీవల గూడూరు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆ గ్రామానికి చెందిన పృథ్వి యూత్‌క్లబ్ ప్రతినిధులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా యూత్‌క్లబ్ నుండి రూ.5 వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ముత్యం శ్రీనివాస్, దోసపాటి శ్రీనివాస్, పుల్లూరు రాజు, బత్తుల రమేష్, శేఖర్, సుమన్, అశోక్ పాల్గొన్నారు.



# పైప్ లైన్ లీకేజీలతో ప్రజలు పరేషాన్

**పైపులైన్ లీకేజీలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?**

**లక్షలతో తాత్కాలిక మరమ్మత్తులు ఫలితం మాత్రం శూన్యం**

**మరమ్మత్తులతో ధ్వంసం అవుతున్న రోడ్లు**

**అధికారులకు తలనొప్పిగా మారిన పాత పైపులైన్లు**

**నూతన పైపులైన్ వేయించాలని స్థానికుల విజ్ఞప్తి**

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ కార్పొరేషన్ :**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో ప్రధాన పైప్లైన్ లీకేజీలతో మంచినీరు సరఫరాకు ఆటంకం ఏర్పడుతోంది. నగరంలోని పలు ప్రాంతాలలో కొన్ని నెలలుగా మంచినీటి సరఫరా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల సరఫరా అయినప్పటికీ కొళాయిల ద్వారా సన్నగా రావడం అలాగే అతి కొద్ది సమయంలోనే నీటి సరఫరా బంద్ కావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మహానగరంలో మంచినీటి కొరత ఏంటి అని పన్నుల వసూళ్లలో చూపించిన చొరవ నగరంలో మంచినీటి సరఫరా పై ఎందుకు అధికారులు చొరవ చూపడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద తరచూ పైపులైన్ లీకేజీల వల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. దాదాపు మూడు నెలల్లో ఇప్పటివరకు మూడుసార్లు తాగునీటి ప్రధాన పైపులైన్ల కు లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో నీరంతా వరదలా రోడ్డుపైనే ప్రవహిస్తున్నది. అది ప్రధాన కూడలి కావడం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో పదేపదే రోడ్లు తవ్వడం తో స్థానిక ప్రజలు వాహనదారులు నరకం చూస్తున్నారు.. అంతేకాకుండా స్థానికంగా వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ పైపులైన్ మ రమ్మతుల కోసం గుక్కేదారులకు అప్పగించి లక్షలాది రూపాయలు వెచ్చిస్తు న్నపూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. రెండు నెలల క్రితం ఒకసారి, గత నెలలో రెండుసార్లు రూ. లక్షన్నర ఖర్చుతో పైపులైన్ లీకేజీలకు





మరమ్మతులు చేశారని అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తాజాగా మూడు రోజు లక్రితం ఇదే పరిస్థితి ఏర్పడంతో మళ్లీ పైపులైన్ కోసం నడి రోడ్డుపై తవ్వించారు. దీంతో మళ్లీ రవాణా సౌకర్యానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.

లీకేజీ సమస్యలపై స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమా రస్వామి, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ డీఈ రంగారావు మరమ్మతులను గతంలో లాగే ప్రస్తుతం కూడా వీరు పరిశీలిస్తున్నారు. డీఈ రంగారావు ఆధ్వర్యంలో పైపులైన్ మరమ్మతులను తాత్కాళికంగా పూర్తి చేయించారు. పాతకాలం నాటి పైపులైన్ తో అధికారులు పరేషాన్ అవుతున్నారు. పోచమ్మమైదాన్ నుంచి దేశాయిపేట రోడ్డు మార్గంలో వేసిన పైపులైన్ సుమారు 40 ఏళ్ల క్రితం పాతకాలం నాటిది కావడంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నట్లు అధికారులు చెబుతున్న మాట. అంతేకాకుండా ఆనాడు పైప్ లైన్లకు రబ్బర్ వాచర్లు వాడడం వ ల్లపైపులైన్ల జాయింట్స్ ఊడి తరుచూ లీకేజీలు ఏర్పడుతున్నట్లు చెబు తున్నారు. దీనివల్లే ఈ మార్గంలో ఉన్న నాలుగు పైపులై న్లకు లీకేజీలు ఏర్పడుతున్నట్లు అధికారులు భావిస్తు న్నారు. అయితే మళ్లీ లీకేజీలు ఏర్పడకుండా ఈ సారి త గరంతో కూడిన ప్యాకింగ్ చేశామని అయినా లీకే జీలు ఏర్పడితే ఏమీ చేయలేని అధికారులు అంటున్నారు. ఇదిలా ఉంటే స్థానిక ప్రజలు మాత్రం మాటిమాటికి మరమ్మత్తుల పేరుతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని పాత పైప్ లైన్ ను తొలగించి నూతన పైపులైన్ వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎట్టకేలకు పోచమ్మ మైదాన్ ప్రాంతాలలో మూడు రోజుల మరమ్మతుల అనంతరం సోమవారం మంచి నీటిని విడుదల చేశారు.



# ఘనంగా అబ్బుల్ కలాం జయంతి

**చిత్రపటానికి పూలమాల సమర్పించిన కలెక్టర్ ప్రావీణ్య**

**ప్రభాతవార్త సుబేదారి:**



సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరం నందు జాతీయ విద్యా దినోత్స వంలో మోలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్స వం కలెక్టరేట్లో జరుపుకుంటున్నాము అలాగే మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ లో కూడా జరుపుకుంటున్నాము. భారతరత్న పొందిన గొప్ప వ్యక్తి అని, ఈరోజు ఉన్న చాలా సంస్థలు ఐఐటి మరియు సిఎస్ఐఆర్ సంస్థలు అన్నీ కూడా ఆయన చేసిన కృషి ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై వి గణేష్ ,డియండబ్లూఓ మురళీధర్ రెడ్డి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# మౌకిక వివరాల సేకరణ మాత్రమే..

**ఆధారాల కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదు**

**బ్యాంక్ అకౌంట్, ఓటీపీ అడిగితే పోలీసులకు ఫిర్యాదుచేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో జరుగుతన్న సమగ్ర సర్వేలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో అడిగిన ప్రశ్నలకు ఎన్యుమరేటర్లు కేవలం ప్రజలు తెలిపిన వివరాలను మాత్రమే నమోదు చేసుకుంటున్నారని, ఆధార్, ధరణి బ్యాంకు అకౌంట్ తదతర వాటికి సంబంధించిన ఎలాంటి ఆధారాలుగానీ జిరాక్స్‌లు గానీ తీసుకోకూడదని, ఎన్యుమరేటర్లకు తెలిపినట్లు కలెక్టర్ రిజ్వాన్‌భాషా స్పష్టం చేశారు. జఫర్‌గడ్ మండలం తిమ్మంపేటలో జరుగుతున్న సర్వేను సోమవారం కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, సర్వేకోసం వచ్చిన ఎన్యుమరేటర్‌లకు కేవలం మౌకికంగా మాత్రమే వివరాలను తెలియచేస్తే సరిపోతుందన్నారు. బ్యాంక్ అకౌంట్, ఓటీపీ ఎవరైనా అడిగిన పక్షంలో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు. వారిపై సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతీ ఎన్యుమరేటర్‌కు గుర్తింపు కార్డును జారీ చేశామని, అలాగే సర్వేను ఎలా చేయాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాల మీద ఎన్యుమరేటర్లకు జిల్లా, మండలస్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలలో సూచనలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేలో ఎన్యుమరేటర్లకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్క నిరుపేదకు అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసూతి కేసులు నమోదు చేయండి

**ఆకస్మిక తనిఖీలు చేసిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్...**



**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో:**

హన్మకొండ ప్రసూతి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ఇంకా ఎక్కువగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన సేవలను అందించాలని కమిషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆర్. వి. కర్ణన్, ఆదేశించారు. సోమవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా ప్రసూతి ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్ ను సందర్శించి రోజుకు ఎన్ని టిఫా స్కానింగ్, గైనిక్ స్కాన్ లు చేస్తున్నది తెలుసుకొని వివరాలను టీ డయాగ్నస్టిక్ హబ్ పోర్టల్లో నమోదు చే య్ యా ల న్నా ర ు. అనంతరం లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్, వార్డు, నవ జాత శిశువు సంరక్షణ కేంద్రం మిల్క్ బ్యాంకు, ఐ సి టీ యు సెంటర్ లను సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ మరియు లేబర్ రూంలో ఉన్న వసతులను, పరికరాలను, గైనకాలజిస్టులు, అనస్తీషియా లు ఎంతమంది అందుబాటులో ఉన్నారని, ప్రతి రోజు ప్రసవాలు మరియు ఇతర ఆపరేషన్ లు ఎన్ని జరుగుతున్నాయో తెలుసుకున్నారు. కె షీట్ లను, ఇతర రికార్డులను పరిశీలించారు. వార్డు లను సందర్శించి పేషెంట్ లతో మాట్లాడి అందుతున్న సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ లో అందుబాటులో ఉన్న మందుల వివరాలను తెలుసుకొని అందుబాటులో లేని మందుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ పిహెచ్‌సి నుండి జిఎంహెచ్ కు 3 వ, 4 వ చెక్అప్ పరీక్షలకు వచ్చేలా ఆశాలు, ఏఎన్ఎం లు చూడాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధుల్లో ఉన్న పీజీ విద్యార్థులు, శిక్షణలో ఉన్న నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులతో మాట్లాడారు. ఆశాలు, ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన, సెలువులో ఉన్న వారి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కే. లలితాదేవి, ప్రొఫెసర్ రాజ్య లక్ష్మి, డాక్టర్ అంబరీ ,డాక్టర్ నాగ రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర మెడికల్ ఆఫీసర్

**మహబూబాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ సహదేవరావు బోర్కడే సోమవారం జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్ వత్స వ్‌టోప్పోతో కలసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం నుండి మందుల సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తుందని తమతమ ఆసుపత్రుల్లో స్టాక్‌ను పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా స్టాక్ ఇండెంట్‌ని సమర్పించినట్లైతే అట్టి మందులను సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈఔషదీ పోర్టల్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ తగిన సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో



ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డియంహెచ్‌వో మురళీధర్, ఉమామహేశ్వర్, వెంకటకృష్ణ, విద్యాసాగర్, గఫార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.